RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్


ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

తెలుగు దినపత్రిక

CITIZEN TIMES TELUGU DAILY

VOLUME: 17 | ISSUE: 228 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | VISAKHAPATNAM 14-3-2026 | Pages: 8 | Rs: 2/-

సంపుటి : 17 | సంచిక :228 | ఎడిటర్ : కంచర్ల సందీప్ కుమార్ | విశాఖపట్నం 14-3-2026 | పేజీలు : 8 | రూ: 2/-



# రాష్ట్రంలో భారీగా భూ కేటాయింపులు...

## ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ...

## పరిశ్రమలు, విద్యాలయాలకు పెద్దపీట



**అమరావతి సిటిజన్ టైమ్స్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జల జీవన్ మిషన్, పోలవరం ప్రాజెక్టు పనుల వేగవంతం, కడప స్టీల్ ప్లాంట్‌కు భూ కేటాయింపులు, గిరిజన రైతులకు సబ్సిడీలు, మహిళల కోసం హాస్టళ్లు వంటి అనేక ముఖ్యమైన ప్రతిపాదనలను ఆమోదించారు. సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు.

**భూ కేటాయింపులపై కీలక నిర్ణయాలు**

రాయలసీమ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు పరిధిలోని పలు గ్రామాల్లో 424.45 ఎకరాల ప్రభుత్వ భూమిని జేఎస్‌డబ్ల్యూ స్టీల్ సంస్థకు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.21.30 కోట్ల చెల్లింపుపై ఈ భూమిని ఏపీ ఐఐసీకి బదలాయించనున్నారు. రెండేళ్లలో ప్లాంట్ ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. వీటితో పాటు కిమ్స్ ఆసుపత్రికి 2 ఎకరాలు, సంబంధిత ట్రస్టుకు 23 ఎకరాలు, తుళ్లూరు ఎడ్యుకేషన్ సొసైటీకి 3 ఎకరాలు పరిహారంగా కేటాయించారు. బాపట్ల జిల్లాలో లగ్జరీ రిసార్టుల కోసం ఏపీ టూరిజం అథారిటీకి 17 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి 20 ఎకరాలు, నెల్లూరులో ఈఎస్ఐసీ ఆసుపత్రి నిర్మాణానికి ఎకరం భూమిని కేటాయించారు. ముత్తుకూరులో సింగపూర్ కంపెనీ సీఎస్ఆర్ నిధులు రూ.20 కోట్లతో నిర్మించనున్న ఆసుపత్రి కోసం 86 సెంట్ల భూమిని నామమాత్రపు ధరకు ఇచ్చేందుకు నిర్ణయించారు.

**గిరిజన రైతులకు 100 శాతం సబ్సిడీ**

దాత్రి ఆభా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్‌లో భాగంగా 8 గిరిజన జిల్లాల్లోని అటవీ హక్కు పత్రాలు (ఎఫ్ఆర్ఏ) ఉన్న రైతులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' పథకం కింద డ్రిప్ ఇరిగేషన్‌పై 100 శాతం, స్ప్రింక్లర్లపై 90 శాతం సబ్సిడీని శాచురేషన్ పద్ధతిలో అందించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొండ ప్రాంతాల్లో సాగు చేసే గిరిజనులకు నీటి వనరుల సమస్యను అధిగమించి, అధిక దిగుబడులు సాధి ంచేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను 54 శాతానికి పెంచుకోవడం వల్లే ఇది సాధ్యమైందని మంత్రి వివరించారు.

**నీటి కాలుష్య నివారణ చట్టానికి ఆమోదం..బీ** కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'నీటి కాలుష్య నివారణ,

తరువాయి 2లో..


## ఎల్పీజీ ట్యాంకర్లను హార్మూజ్ దాటించేందుకు.. ఇరాన్‌తో భారత్ చర్చలు..



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

దేశంలో వంటగ్యాస్ కొరతపై ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం చర్యలు చేపట్టింది. ఇప్పటికే బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు ప్రయత్నిస్తుండగా.. వంటగ్యాస్ లభ్యతను పెంచేందుకు భారత్‌కు రావాల్సిన ఎల్పీజీ ట్యాంకర్ల కోసం ఇరాన్‌తో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ జాతీయమీడియా కథనాలు వెల్లడించాయి. భారత్‌కు

తరువాయి 2లో..




## గల్ఫ్‌లో డీశాలినేషన్ ప్లాంట్లు లక్ష్యంగా దాడులు

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

పర్షియన్ గల్ఫ్ ప్రాంతాన్ని క్షిపణులు, డ్రోన్లు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే.. చమురు ధరలపై పడే ప్రభావం గురించి అన్ని దేశాలు ఎక్కువగా ఆలోచిస్తున్నాయి. ప్రపంచంలోని ఐదో వంతు ముడిచమురు ఎగుమతి గల్ఫ్ ప్రాంతం నుంచి సాగడమే ఇందుకు కారణం. అయితే పశ్చిమాసియాలోని నగరాలకు తాగునీటిని సరఫరా చేసే మౌలికవసతులూ అదే స్థాయిలో ముప్పును ఎదుర్కొంటున్నాయి. దీనివల్ల లక్షల మంది దాహార్తితో అలమటించే పరిస్థితి ఉత్పన్నమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచంలోనే నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో పర్షియన్ గల్ఫ్ కూడా ఉంది. అందువల్ల అక్కడ సముద్రజలాలను సేకరించి, వాటిలోని లవణాలను తొలగించి, తాగునీటి అవసరాలను తీర్చుకుంటుంటారు. ఈ ప్రక్రియలో సముద్రనీటిని మందపాటి ఫిల్టర్ల గుండా పంప్ చేసి వడకడతారు. ఈ ప్రక్రియను రివర్స్ ఆస్మాసిస్ అంటారు. అలాగే నీటిని ఆవిరి చేసి.. ఈ క్రమంలో లవణాలను వేరు చేసే మరో విధానం కూడా ఉంది. ఈ ప్లాంట్లను నిర్లవణీకరణ కర్మాగారాలు (డీశాలినేషన్ ప్లాంట్లు)గా పిలుస్తారు. వీటి నుంచి ఉత్పత్తయ్యే మంచినీరు గల్ఫ్ ప్రాంతంలోని నగరాలు, పరిశ్రమలు, కొంతమేర వ్యవసాయానికీ

తరువాయి 2లో..

## తృణమూల్ నేతలకు అపాయింట్‌మెంట్ ఇవ్వని రాష్ట్రపతి



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము (ౌతీవంటఅనవత్ ఱతీశీబజూఖఎఱ వీబతీఎబ) ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరిన తృణమూల్ నేతలకు చుక్కెదురైంది. సమయాభావం వల్ల వారిని రాష్ట్రపతి కలవడం సాధ్యం కాదని అధికార వర్గాలు పేర్కొన్నాయి. పశ్చిమబెంగాల్‌లో ఆదివాసీలకు అందుతున్న సంక్షేమ పథకాలను రాష్ట్రపతికి తెలియజేసేందుకు 12 మంది సభ్యులతో కూడిన టీఎంసీ బృందం అనుమతి కోరగా.. ఈ మేరకు సమాధానం వచ్చింది. అయితే, వచ్చే వారం అయినా తమకు రాష్ట్రపతి సమయం కేటాయించాలని కోరుతూ ఆ బృందం మరో లేఖను రాష్ట్రపతి భవన్‌కు పంపించినట్లు తెలుస్తోంది. ఇటీవల రాష్ట్రతి ద్రౌపది ముర్ము పర్యటన

తరువాయి 2లో..

## ఏపీ వ్యాపారులకు గుడ్ న్యూస్.. ఇక 24 గంటలూ షాపులు ఓపెన్..!


**అమరావతి సిటిజన్ టైమ్స్**

ఏపీలోని వ్యాపారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. సులభతర వాణిజ్యంలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో దుకాణాలు, వాణిజ్య సంస్థలను 24 గంటలూ నిర్వహించుకునేందుకు అనుమతిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. 4 లక్షలు అంతకంటే ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేసింది. రాష్ట్ర కార్మిక శాఖ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. షాపులు, వాణిజ్య సంస్థల చట్టం-1988లోని కొన్ని నిబంధనల నుంచి మినహాయింపు ఇస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ వెసులుబాటు కల్పిస్తూనే ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం కొన్ని స్పష్టమైన నిబంధనలను విధించింది. ప్రతి ఉద్యోగితో వారానికి గరిష్ఠంగా 48 గంటలు మాత్రమే పని చేయించాలని, ఆ సమయం మించితే తప్పనిసరిగా ఓవర్ టైం జీతం చెల్లించాలని ఆదేశించింది. అలాగే, ఉద్యోగులందరికీ వారానికి ఒక రోజు సెలవు ఇవ్వాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ

తరువాయి 2లో..




## ఏపీకి భారీగా కేంద్ర నిధులు



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు భారీ ఊరటనిస్తూ విపత్తు సహాయక నిధులను విడుదల చేసింది. గతేడాది అక్టోబర్‌లో సంభవించిన మొంథా తుపాను, దానివల్ల ఏర్పడిన ఆకస్మిక వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం అదనపు ఆర్థిక

తరువాయి 2లో..

## సమ్మె నోటీసు ఇచ్చిన తెలంగాణ ఆర్టీసీ జేఏసీ

**తెలంగాణ, సిటిజన్ టైమ్స్**



తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంలో చేయడంతో పాటు వివిధ డిమాండ్లపై కార్మికులు ఈ నోటీసు ఇచ్చారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే

తరువాయి 2లో..

## ఎడిటోరియల్

# అవిశ్వాసం...విపక్షం సాధించిందేంటి ?

ప్రతిపక్షాలకు పాలక పక్షం తీరు నచ్చనపుడు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టవచ్చు. అది ఏ రూపంలో అయినా ఉండొచ్చు. బిల్లుల మీద ఓటింగ్ ని కోరవచ్చు, అలాగే సభలో వివిధ అంశాల మీద ఓటింగ్ కి డిమాండ్ చేయవచ్చు, అయితే ఏమి చేసినా విపక్షాలు తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించగలగాలి. ఇక గత నెలలో ఇండియా కూటమికి చెందిన ఎంపీలు అంతా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా మీద అవిశ్వాసం పెట్టాలని నిర్ణయించారు. నిజానికి స్పీకర్ మీద విపక్షం చాలా కాలంగా కొంత అసహనంగా ఉంది. దానికి ఏకంగా అవిశ్వాసం అన్న మార్గాన్ని ఎంచుకుంది. పార్లమెంట్ బడ్జెట్ తొలి సెషన్ లో ఇచ్చిన ఈ తీర్మానం మీద చర్చ అన్నది రెండవ సెషన్ లో రెండవ రోజు మొదలై మూడవ రోజున ముగిసింది. దాదాపుగా ఇరవై గంటల పాటు సాగిన ఈ చర్చలో చివరికి ఓం బిర్లా మీద అవిశ్వాసం వీగిపోయింది. మూజు వాణి వోటుతోనే ఈ తీర్మానం ఓడిందని స్పీకర్ చెయిర్ లో ఉన్న జగదాంబికా పాల్ స్పష్టం చేశారు. అధికార పక్షం నుంచి ఎన్డీయే కూటమి సభ్యులు మొత్తం చేతులెత్తి ఈ తీర్మానానికి వ్యతిరేకంగా నిలిచారు. ఇక విపక్షం అయితే ఎటూ సంఖ్యా బలం చూసుకుందో ఏమో అంత సీరియస్ గా ఓటింగ్ విషయంలో చూపించలేదని అంటున్నారు. అంతే కాదు ఎన్డీయే కూడా ఈ తీర్మానం ఎటూ వీగిపోతుందని లైట్ తీసుకుంది అని అంటున్నారు దాంతో మూజు వాణి ఓటుతోనే ఈ తీర్మానం వీగిందని సభలో ప్యానల్ స్పీకర్ ప్రకటించారు. ఇక ఈ తీర్మానం ఎందుకు అంటే సభా సంప్రదాయాలు కాపాడడం, సభ్యులందరిదీ సభ అని తెలియచేయడం కోసం అని ఇండియా కూటమి ఎంపీలు తమ ప్రసంగాలలో చెప్పాయి. అయితే స్పీకర్ మీద ఓటింగ్ పెట్టడం ద్వారా విపక్షాలు దిగజారుడు రాజకీయాలకు దిగాయని ఎన్ డీయే కూటమి నుంచి విమర్శలు వచ్చాయి. ఇక హోం మంత్రి అమిత్ షా అయితే ప్రభుత్వం తరపున మాట్లాడుతూ రాహుల్ గాంధీ మీద తీవ్ర విమర్శలు చేశారు. ఆయనకు సభ అంటే సీరియస్ నెస్ లేదని అన్నారు. బడ్జెట్ సెషన్ వంటి కీలకమైన సందర్భాలలో ఆయన విదేశాల్లో ఉంటారని ఎద్దేవా చేశారు. సభలో దేశంలో మాట్లాడాల్సిన అంశాలు విదేశాల్లో మాట్లాడుతారు అని విమర్శించారు. ఏ సబ్జక్టు మీద ఎపుడు ఎందుకు మాట్లాడాలో రాహుల్ కి కాంగ్రెస్ సీనియర్ ఎంపీలు చెప్పాలని అమిత్ షా చురకలు అంటించారు. రాహుల్ గాంధీ కూడా గట్టిగానే మాట్లాడారు, సభ మొత్తం అధికార పక్షం అనుకూలంగా చేసుకుంటోందని అన్నారు తనకు మాట్లాడే చాన్స్ ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు. అయితే రాహుల్ ఆరోపణలను అమిత్ షా లెక్కలతో సహా తిప్పి కొట్టడంతో రాహుల్ సహా ఇండియా కూటమి ఇరుకున పడినట్లు అయింది. లెక్కలు తీస్తే కనుక 2014 నుంచి 2026 దాకా జరిగిన ప్రతీ సభలో కాంగ్రెస్ ఎంపీలకే ఎక్కువ సార్లు మాట్లాడే చాన్స్ లభించింది అని అమిత్ షా వివరించారు 17వ లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి 52 మంది సభ్యులు ఉండగా, 157 గంటల 55 నిమిషాల సమయం ఇచ్చారని ఆయన అన్నారు. దానితో పోల్చితే బిజెపికి 349 గంటల 8 నిమిషాలు ఇవ్వగా తమ పార్టీ సభ్యులు 303 ఉన్నారని అన్నారు మరి స్పీకర్ ఓం బిర్లా బిజెపి కంటే కాంగ్రెస్‌కు ఏకంగా ఆరు రెట్లు ఎక్కువ సమయం కేటాయించారని ఆయన అన్నారు. ఈ చర్చలో అమిత్ షా ఏకంగా ఎమర్జెన్సీ సందర్భాన్ని గుర్తుకు తెచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పుడూ ప్రతిపక్షాల గొంతును అణచివేయడానికి ప్రయత్నించలేదని అన్నారు. 1975లో ఎమర్జెన్సీ సమయంలో మొత్తం ప్రతిపక్షాలను జైలులో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పడేసిందని ఆయన ఆరోపించారు. సభలో ప్రతిపక్షాలు నియమాలను పాటించవని, కానీ వారికి మాట్లాడే అవకాశం లభించలేదని ఫిర్యాదు చేస్తాయని ఆయన ఫైర్ అయ్యారు. ఇక స్పీకర్ ఏ రాజకీయ పార్టీకి కాకుండా సభకు చెందినవారని ఆయన నొక్కి చెప్పారు. దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకురావడం విచారకరమైన సంఘటనగా అమిత్ షా అభివర్ణించారు. లోక్‌సభ నిబంధనల ప్రకారం, స్పీకర్ నిర్ణయాలే అంతిమమైనవిగా పరిగణించబడతాయని అన్నారు. ఈ చర్చలో పాల్గొన్న బిజెపికి చెందిన ఎంపీ రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు సభలో భాగం కానీ ప్రతిపక్ష నాయకుడి ప్రవర్తన కూడా అంతే బాధ్యత వహిస్తుందని అన్నారు. గత 72 సంవత్సరాలలో స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానంపై చర్చ రెండుసార్లు మాత్రమే జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్‌కు చెందిన సీనియర్ ఎంపీ కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ, ఈ తీర్మానం ప్రజాస్వామ్యం యొక్క ప్రాథమిక సూత్రానికి దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి సంబంధించినదని అన్నారు. ప్రతిపక్ష సభ్యుడు మాట్లాడటానికి నిలబడినప్పుడల్లా మైక్ ఆపివేయబడిందని ఆయన ఆరోపించారు. పార్లమెంటు అనేది చర్చించడానికి ఒక వేదికని ఆయన అన్నారు. మొత్తంగా జరిగిన చర్చ చూస్తే ఎందుకు స్పీకర్ మీద అవిశ్వాస తీర్మానం ఇచ్చారో విపక్షం సరిగ్గా చెప్పలేకపోయింది అన్న మాట వినిపిస్తోంది.అదే సమయంలో అధికార పక్షం బలాన్ని మరోసారి గట్టిగా తెలియచేసినట్లు అయింది అని అంటున్నారు.

# సమ్మె నోటీసు ఇచ్చిన తెలంగాణ ఆర్టీసీ జేఏసీ

సమ్మెకు వెళతామని హెచ్చరించారు. సమ్మె తేదీపై 14 రోజుల తర్వాత నిర్ణయం తీసుకుంటామని ఆర్టీసీ జేఏసీ తెలిపింది. ఆర్టీసీ ఎండీ అందుబాటులో లేకపోవడంతో పేషీలో నోటీసులు ఇచ్చింది. లేబర్ కమిషనర్ కార్యాలయంలోనూ నోటీసులు ఇచ్చింది. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని ఆర్టీసీ జేఏసీ కోరింది. మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల రూ.350 కోట్లు కోత లేకుండా ఇవ్వాలని, పాత బకాయిలు రూ.2,500 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, ఉద్యోగులపై అధిక పనిభారం తగ్గించాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో భారీగా భూ కేటాయింపులు...

నియంత్రణ సవరణ చట్టం-2024'ను రాష్ట్రంలోనూ అమలు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ కొత్త చట్టం ప్రకారం, చిన్న చిన్న ఉల్లంఘనలకు విధించే జైలు శిక్షలను తొలగించి, వాటి స్థానంలో జరిమానాలు మాత్రమే విధిస్తారు. ఈ చట్టాన్ని ఆమోదించడం ద్వారా రాష్ట్రంలోని కాలుష్య నగరాలకు 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం' కింద కేంద్రం నుంచి నిధులు పొందేందుకు, పరిశ్రమలపై ఫీజుల భారం తగ్గించుకునేందుకు వీలు కలుగుతుంది.

**ఉద్యోగినుల కోసం 'సఖీ నివాస్' హాస్టళ్లు**

మిషన్ శక్తి పథకం కింద రాష్ట్రంలో ఉద్యోగాలు చేసే మహిళల కోసం 'సఖీ నివాస్' పేరుతో 30 వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. సురక్షితమైన వసతితో పాటు, చిన్న పిల్లలున్న తల్లుల సౌకర్యార్థం ఈ హాస్టళ్లలో క్రెష్ (శిశు సంరక్షణ కేంద్రం) సదుపాయాన్ని కూడా కల్పిస్తారు. ఉద్యోగినులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో హాస్టల్ నిర్వహణకు 8 మంది సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తారు.

**వ్యాపారులకు జీఎస్టీ ట్రైబ్యునల్స్**

జీఎస్టీ సంబంధిత వివాదాల పరిష్కారాన్ని సులభతరం చేసేందుకు, వ్యాపారులకు సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అన్ని అప్పీళ్లను విజయవాడలోనే విచారిస్తుండటంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీన్ని నివారించేందుకు విశాఖపట్నం, తిరుపతి, విజయవాడలలో మూడు అప్పిలేట్ ట్రైబ్యునల్ కార్యాలయాలను నోటిపై చేసేందుకు కేబినెట్ ఆమోదించింది. దీనివల్ల కేసులు త్వరగా పరిష్కారమై రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం కూడా సకాలంలో అందుతుంది.

**జల జీవన్ మిషన్‌కు భారీగా నిధులు**

ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన జల జీవన్ మిషన్ (జేజేఎమ్) పథకం గడువు ముగిసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ చొరవతో కేంద్రం దానిని 2028 వరకు పొడిగించింది. ఈ నేపథ్యంలో, వివిధ పథకాల కింద నిధులు సమకూర్చుకుని రూ.9,355 కోట్ల విలువైన ఏడు భారీ ప్రాజెక్టులకు మంత్రివర్గం పరిపాలన ఆమోదం తెలిపింది. అలాగే, తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న 3000 నివాస ప్రాంతాలకు రూ.1,814.71 కోట్లతో తాగునీటి పనులు చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 76 మండలాల్లోని 65 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

**కొత్తగా కేంద్రీయ విద్యాలయాలు**

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఊతమిస్తూ మూడు కొత్త కేంద్రీయ విద్యాలయాల (కేవీ) ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రాఘవాపురంలో 5 ఎకరాలు, ఏలూరు జిల్లా నూజివీడులో 7 ఎకరాలు, శ్రీకాకుళం జిల్లా పలాస మండలం పురుషోత్తపురంలో 5 ఎకరాల చొప్పున భూమిని కేంద్రీయ విద్యాలయ సంఘటన్‌కు కేటాయించారు. బదిలీలపై వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలతో పాటు స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం దీని ముఖ్య ఉద్దేశం.

**పోలవరం పనుల వేగవంతానికి ఆమోదం**

రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనులను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కాంట్రాక్ట్ గడువు జూన్ 2027 వరకు ఉన్నప్పటికీ, పనులను త్వరగా పూర్తి చేసే లక్ష్యంతో మూడో గ్యాంట్రీ క్రేన్‌ను ఏర్పాటు చేసేందుకు అంగీకరించింది. ప్రాజెక్టులో లైనింగ్ పనులతో పాటు, సుదీర్ఘకాలం పనులు నిలిచిపోవడం వల్ల దెబ్బతిన్న రాతి పొరల వద్ద భద్రతా చర్యలు చేపట్టనున్నారు. ఈ అదనపు పనుల కోసం ప్యాకేజీ-63ఏ కు రూ.23.47 కోట్లు, ప్యాకేజీ-64ఏ కు రూ.24.51 కోట్ల అదనపు వ్యయానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి వివరించారు.

# పెను ముప్పు..నీటికి నిప్పు..!

ఆధారం. అక్కడ తీరం వెంబడి ఉన్న వందలాది డీశాలినేషన్ ప్లాంట్లు.. కోట్ల లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నాయి. కువైట్‌లో 90 శాతం తాగునీరు డిశాలినేషన్ ప్లాంట్ల నుంచే వస్తోంది. ఒమన్‌లో అది 86 శాతం, సౌదీ అరేబియాలో 70 శాతం, యూఏఈలో 42 శాతంగా ఉంది. ఈ కర్మాగారాలన్నీ ఇరాన్ అస్త్రశస్త్రాల పరిధిలో ఉన్నాయి.

**పెను ముప్పు...:** నిర్లవణీకరణ ప్లాంట్లు పనిచేయకుంటే గల్ఫ్ ప్రాంతంలోని ప్రధాన నగరాల్లో నీటికి కటకట ఏర్పడుతుంది. డీశాలినేషన్ ప్రక్రియకు భారీగా కరెంటు అవసరం. అందువల్ల గల్ఫ్ ప్రాంతంలోని అనేక నిర్లవణీకరణ ప్లాంట్లు విద్యుత్ కర్మాగారాలతో అనుసంధానమయ్యాయి. ఈ విద్యుత్ మౌలిక వసతులపై దాడి జరిగితే నీటి ఉత్పత్తి కూడా ఆగిపోయే ప్రమాదం ఉంది. అలాగే నిర్లవణీకరణ ప్రక్రియతో ముడిపడ్డ పైప్‌లైన్లు, ఇతర వ్యవస్థలను ధ్వంసం చేసినా నీటి సరఫరాకు ముప్పు ఏర్పడుతుంది. జుబెయిల్ డీశాలినేషన్ ప్లాంట్‌పై కానీ దానితో ముడిపడిన మౌలికవసతులపై కానీ దాడి జరిగితే సౌదీ అరేబియా రాజధాని రియాద్‌ను వారంలోనే ఖాళీ చేయాల్సి రావొచ్చని 2008లోనే అమెరికా హెచ్చరించింది. ఇలాంటి పరిస్థితిని నివారించడానికి సౌదీ అరేబియా, యూఏఈలు భారీగా పైప్‌లైన్ నెట్‌వర్క్‌లు, స్టోరేజీ రిజర్వాయర్లు, ఇతర మౌలిక వసతులను సమకూర్చుకున్నాయి. డీశాలినేషన్ ప్లాంట్లపై దాడి జరిగినా ఈ ప్రత్యామ్నాయాలు కొంతమేర ఆదుకోవచ్చు. అయితే బహ్రెయిన్, ఖతార్, కువైట్‌లకు ఇలాంటి ఏర్పాట్లు పరిమితంగా ఉన్నాయి. అందువల్ల వాటికి ముప్పు ఎక్కువని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**గురి..:** ఈ నెల 8న ఇరాన్ డ్రోన్ దాడి వల్ల బహ్రెయిన్‌లోని నిర్లవణీకరణ కర్మాగారానికి నష్టం వాటిల్లింది. బహ్రెయిన్.. అమెరికా నౌకాదళ 5వ ఫ్లీట్‌కు కేంద్రంగా ఉంది. అందువల్ల ఇరాన్ డ్రోన్లు, క్షిపణుల దాడులకు ఎక్కువగా గురవుతోంది. యూఏఈలోని ఫుజైరా ఎఫ్1 విద్యుత్, నీటి కర్మాగారం కూడా దెబ్బతింది. సమీపంలోని పోర్టుపై దాడి లేదా గాల్లో ధ్వంసమైన డ్రోన్ శకలాలు పడటం వల్ల కానీ ఈ పరిస్థితి తలెత్తి ఉండొచ్చని భావిస్తున్నారు. ఈ నెల 2న దుబాయ్‌లోని జెబెల్ అలీ పోర్టు ఇరాన్ దాడులకు గురైంది. దానికి 19 కిలోమీటర్ల దూరంలోనే భారీ డీశాలినేషన్ ప్లాంట్ ఉంది. దుబాయ్‌లో తాగునీటి అవసరాలను ఎక్కువగా తీర్చేది ఇదే. నాటి దాడిలో ఈ ప్లాంట్‌కు నష్టం జరగకున్నప్పటికీ పొంచి ఉన్న ప్రమాదాన్ని ఇది కళ్లకు కడుతోంది. డీశాలినేషన్ కర్మాగారాలను లక్ష్యంగా చేసుకునే సంస్కృతిని తెచ్చింది అమెరికాయేనని ఇరాన్ ఆరోపిస్తోంది. తమ దేశానికి చెందిన నీటి శుద్ధి కర్మాగారంపై అగ్రరాజ్యం దాడి చేసిందని, దీనివల్ల 30 గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయిందని మండిపడుతోంది.

# పీఎం కిసాన్ మెగా చెక్కు రైతులకు అందజేసిన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**కాకినాడ సిటిజన్ టైమ్స్ కాజులూరు, మార్చి13**

"అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం" 3వ విడత ఆర్థిక సహాయం విడుదలకు సంబంధించి శుక్రవారం కాకినాడ జిల్లా కాజులూరు మండలం, శీల గ్రామం దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు రైతులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగం అనంతరం కాకినాడ జిల్లా అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ మూడో విడత ఆర్థిక సహాయానికి సంబంధించిన మెగా చెక్కును జేసీ అపూర్వ భరత్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధమికరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ- పియం కిసాన్ మూడో విడత ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం నేరుగా రైతులు బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తుందని, అర్హత కలిగిన రైతులు ఎవరికైన ఈ లబ్ధి జమ కాకపోతే ఆందోళన పడకుండా తమకు దగ్గరలోని రైతు సేవా కేంద్రంలోని అధికారులను సంప్రదించాలని ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ రైతులకు సూచించారు. కార్యక్రమంలో కాజులూరు మండలం తహసీల్దార్ జీఎస్.ఠాగూర్, ఎంపీడీవో రాంబాబు స్థానిక ప్రజాప్రతినిధులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


**CHANGE OF NAMEI**

Yendru Durga Prasad,Alias enduru durga prasad, s/o Yendru dorabai ,age 49, R/o badtikragida,budhidaro ,junagarh,kalahandi district, odisha state, hereby declare that my name has been recorded as Enduru durgaparasad s/o dorabai,and date of birth also mentioned as 01-01-1984, instead of 1-06-1976 in my PNB MetLife India Insurance Policy No.20479203, and in my pan Card No. BUUPP2743N . I further declare that enduru durga prasad and Yendru Durga Prasad s/o Yendru dorabai refer to one and the same person—myself only. Henceforth, I shall be known as Yendru Durga Prasad s/o Yendru dorabai for all purposes.


## మొదటి పేజీ తరువాయి

# తృణమూల్ నేతలకు అపాయింట్‌మెంట్ ఇవ్వని రాష్ట్రపతి

సందర్భంగా ప్రొటోకాల్ ఉల్లంఘన చోటుచేసుకొన్న విషయం తెలిసిందే. నాడు దీనిపై ముర్ము స్వయంగా అసంతృప్తి వ్యక్తంచేశారు. ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని నాడు తెలిపారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన తనకు సీఎం నుంచి గానీ.. మంత్రుల నుంచి గానీ అధికారిక స్వాగతం లభించలేదని పేర్కొన్నారు. తాను ముఖ్యఅతిథిగా హాజరుకావాల్సిన ఆదివాసీ సదస్సుకు ఆ రాష్ట్రప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడాన్ని ఆమె ప్రశ్నించారు. 9వ అంతర్జాతీయ సంతాల్ సదస్సులో ప్రసంగించడానికి రాష్ట్రపతి బెంగాల్‌లోని సిలిగుడికి వెళ్లిన సందర్భంగా ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఈ ఘటనపై అధికార, ప్రతిపక్షాల మధ్య పరస్పర విమర్శలు చెలరేగాయి.

# ఎల్పీజీ ట్యాంకర్లను హర్మూజ్ దాటించేందుకు.. ఇరాన్‌తో భారత్ చర్చలు..

పయనమైన 8 ఎల్పీజీ ట్యాంకర్లు ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రస్తుతం హర్మూజ్ జలసంధి వద్ద నిలిచిపోయాయి. వీటిని సురక్షితంగా జలసంధిని దాటించేందుకు భారత ప్రభుత్వం ఇరాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఇందుకు ఇరాన్ అధికారులు సానుకూలంగానే స్పందిస్తున్నారని, త్వరలోనే ఆ ట్యాంకర్లు హర్మూజ్‌ను దాటే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు, ఇప్పటికే పశ్చిమాసియా యుద్ధ జ్వాలల నుంచి రెండు చమురు నౌకలు చాకచక్యంగా బయటపడ్డాయి. ఇందులో ఒకటి బుధవారం భారత్‌కు చేరుకోగా.. మరొకటి రెండ్రోజుల్లో రానుంది. ఈ రెండింటి ద్వారా 3 మిలియన్ బ్యారెళ్ల చమురు అందుబాటులోకి రానుంది.

**కేరళలో 40శాతం హోటళ్లు బంద్**

ఇదిలాఉండగా.. దేశంలో వంటగ్యాస్ కొరత ఆందోళనలు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయి. ఇప్పటికే పలు నగరాల్లో వాణిజ్య సిలిండర్లు (ఞా+ జఎశ్రీఅఅసవతీం) దొరకట్లేదు. దీంతో హోటళ్లు, రెస్టారంట్లు, హాస్టళ్ల నిర్వహణకు ఇబ్బందులు తలెత్తాయి. ఇప్పటికే కొన్ని హోటళ్లు మూతపడ్డాయి. కేరళలో శుక్రవారం నాటికి 40శాతం రెస్టారంట్లు పనిచేయడం లేదు. ప్రత్యామ్నాయ కుకింగ్‌కు అవకాశం లేకపోవడంతో తాము వ్యాపారం నిలిపివేస్తున్నామని ఆయా రెస్టారంట్ల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తంచేస్తున్నాయి. దేశంలో ఇంధన కొరత లేదని కేంద్రం ప్రకటించినప్పటికీ.. కొన్ని గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాలు, పెట్రోల్ బంకుల బయట ప్రజలు బారులు తీరడం ఆందోళన కలిగిస్తోంది.

# ఏపీ వ్యాపారులకు గుడ్ న్యూస్.. ఇక 24 గంటలూ షాపులు ఓపెన్..!

సెలవు దినాల్లో పని చేయించాల్సి వస్తే, అందుకు బదులుగా మరో రోజు ప్రత్యామ్నాయ సెలవు మంజూరు చేయాలని పేర్కొంది. దీంతో పాటు 20 మంది లేదా అంతకంటే ఎక్కువ సిబ్బంది ఉన్న సంస్థలు లైఫ్‌టైమ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందేందుకు కూడా కార్మిక శాఖ అనుమతించింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో వాణిజ్య కార్యకలాపాలు మరింత పెరిగే అవకాశం ఉండగా, అదే సమయంలో ఉద్యోగుల హక్కులకు భద్రత కల్పించడం గమనార్హం.

# ఏపీకి భారీగా కేంద్ర నిధులు

సాయాన్ని మంజూరు చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఈరోజు జరిగిన ఉన్నత స్థాయి కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (చీణ=ఖీ) నుంచి అదనపు సహాయంగా రూ. 341.48 కోట్లు మంజూరు చేశారు. ఏపీతో పాటు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, నాగాలాండ్, జమ్మూకశ్మీర్ వంటి మొత్తం 6 రాష్ట్రాలకు కలిపి రూ. 1,912.99 కోట్ల నిధులను కేంద్రం ఆమోదించింది. గత ఏడాది సంభవించిన వరదలు, క్లౌడ్ బరస్ట్‌లు, భూపాతాలు మరియు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ తీరాన్ని వణికించిన 'మొంథా' తుపాను వల్ల జరిగిన నష్టాన్ని భర్తీ చేయడానికి ఈ నిధులు కేటాయించారు. మొంథా తుపాను వల్ల ఏపీలో సుమారు రూ. 6,300 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసి, తక్షణ సాయం అందించాలని గతంలోనే కేంద్రాన్ని కోరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఇప్పటికే రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి (ూణ=ఖీ) కింద వివిధ రాష్ట్రాలకు నిధులు విడుదల చేసిన కేంద్రం, ఇప్పుడు అదనపు సాయం అందించడం ద్వారా విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు తోడ్పాటునందించింది.

# ఒకే రోజు 20 కోట్లతో అభివృద్ధి పనులకు గంటా శంకుస్థాపన

## ఏపీ చరిత్రలోనే ఒకే వార్డులో ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం ప్రథమం.

## మధురవాడ 5వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు.

## కార్పొరేటర్ మొల్లి హేమలత కృషిపై ప్రశంసలు.

**మధురవాడ, సిటిజన్ టైమ్స్, మార్చి 13**

మధురవాడ ప్రాంత అభివృద్ధిలో సరికొత్త అధ్యాయం మొదలైందని,ఒకే రోజు ఒకే వార్డులో 20 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే రికార్డు అని భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.జీవీఎంసీ 5వ వార్డు పరిధిలో సుమారు 20 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 29 రకాల అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. శివశక్తినగర్‌లో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో కార్పొరేటర్ మొల్లి హేమలతతో కలిసి ఎమ్మెల్యే పాల్గొని శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.నియోజకవర్గంలో చక్కని నాయకత్వం ఉంటే అభివృద్ధి ఎలా జరుగుతుందో మధురవాడ 5వ వార్డు నిదర్శనమని,కార్పొరేటర్ మొల్లి హేమలత చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. వార్డులోని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ క్రింది పనులకు అనుమతులు.. బీటీ - సీసీ రోడ్లు శివశక్తినగర్, తిమ్మాపురం,మారివలస, అయోధ్య నగర్ ప్రాంతాల్లో సుమారు 8 కోట్ల రూపాయలతో హాట్‌మిక్స్ పద్ధతిలో రహదారుల విస్తరణ,పునరుద్ధరణ. కాలువలు -వంతెనలు.. శివశక్తినగర్ - తిమ్మాపురం మధ్య 1.55 కోట్లతో బాక్స్ కల్వర్టు,వివిధ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల.



చెరువులు,శ్మశానవాటికలు.. బొట్టవానిపాలెం చెరువు అభివృద్ధికి1.96 కోట్లు, పరదేశిపాలెం,సాయిరాం కాలనీ,నగరంపాలెం శ్మశానవాటికల అభివృద్ధికి నిధులు.వైయస్సార్ నగర్ కళ్యాణ మండపం పూర్తి చేయడం,బొట్టవానిపాలెం వద్ద కొత్త కమ్యూనిటీ హాల్ నిర్మాణం.పనులను త్వరితగతిన,అత్యంత నాణ్యతతో పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గంటా సహకారంతో వార్డులోని ప్రతి వీధిలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని,త్రాగునీరు, రోడ్ల సమస్యలకు



అంచెలంచెలుగా పరిష్కారం చూపుతున్నామని, మధురవాడ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధురవాడ జోన్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, విజయబాబు,ఈఈ శాంతి రాజు, డిఈ మణికుమార్ రాష్ట్ర నాయకులు మొల్లి లక్ష్మణరావు,పిల్లా వెంకట్రావు, వాంద్రాశి అప్పలరాజు, మన్యాల సోంబాబు,బోయి వెంకటరమణ,వార్డు అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ, ఈగల రవికుమార్, డైరెక్టర్ నాగోతి సూర్య ప్రకాష్,నాగోతి అనిత,మామిడి దుర్గారావు జనసేన,బీజేపీ నాయకులు దేవర శివ,ఎండ అప్పారావు కూటమి కార్యకర్తలు,స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 30, 37వ వార్డుల డిజిటలైజేషన్ వేగవంతం చేయండి

### వార్డు నేతలతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖపట్నం,సిటిజన్ టైమ్స్, మార్చి 13**

దక్షిణ నియోజకవర్గం 30, 37వ వార్డు లో డిజిటలైజేషన్ ను వేగవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్కుమార్ సూచించారు. ఆసీలమెట్ట పార్టీ కార్యాలయంలో 30 వ వార్డు అబ్జర్వర్ మరియు స్టేట్ యూత్ సెక్రటరీ కనకల ఈశ్వర్, అధ్యక్షుడు దశమంతల మాణిక్యాలరావు ఆధ్వర్యంలో అలాగే 37 వార్డు ఇంచార్జి మరియు జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు ఆధ్వర్యంలో సీనియర్ నేతలతో శుక్రవారం వాసుపల్లి సమావేశం అయ్యారు. పార్టీ బలోపేతంలో భాగంగా అధిష్టానం ఆదేశాల మేరకు క్యాడర్ రిజిస్ట్రేషన్, అనుబంధ సంఘాల కమిటీ డిజిటలైజేషన్ను క్రమ పద్ధతిలో పూర్తి చేయాలన్నారు. పలు సూచనలు సలహాలు వార్డు శ్రేణులకు అందజేశారు. 37 వ వార్డు లో డిజిటలైజేషన్ ప్రక్రియ చురుకుగా జరుగుతున్నాయని రామరాజును అభినందించారు. 30వ వార్డు మాత్రం డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని నేతలకు ఆదేశించారు. క్యాడర్లో గుర్తింపు పొందిన కార్యకర్తలకు నేరుగా అధిష్టానం పార్టీ బాధ్యతలు అందజేస్తూ సముచిత స్థానం కల్పిస్తారని ఈ సందర్భంగా వాసుపల్లి తెలిపారు. గత తప్పిదాలు పునరావృతం కాకుండా ప్రతి కార్యకర్తను ప్రోత్సహిం చేందుకు మన అధినేత జగన్మోహన్ రెడ్డి నూతన ఆలోచన విధానంతో ముందుకు వెళ్తున్నారన్నారు. పార్టీ బలోపేతం, వైసీపీ శ్రేణులకు సముచిత స్థానం రెండు కళ్ళుగా భావిస్తూ ఆన్లైన్ విధానంలో నమోదు ప్రక్రియను డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందన్నారు. నియోజ కవర్గంలో 30 వార్డు ముందంజలో ఉండే విధంగా త్వరగా డిజిట లైజేషన్ పూర్తి చేయాలని వాసుపల్లి ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి చోడిపిల్లి శివ, సౌత్ వైయస్సార్.టీ.ఎఫ్ ప్రెసిడెంట్ దైవ కుమారి సారిక, వంశీ, ఆనంద్, జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, 30 వార్డు వైసిపి సీనియర్ నాయకులు స్టేట్ ఆర్.టి.ఐ సెక్రటరీ దశమంతుల చిన్ని, సౌత్ జిల్లా ప్రెసిడెంట్ వడ్డాది దిలీప్, సౌత్ ప్రెసిడెంట్స్ ఆకుల శ్యామ్, తాడి రవి తేజ ,లీల కృష్ణ,వార్డ్ నాయకులు వేణు, రమేష్ తేజ పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫోటో లేకపోవడంతో అలిగిన మాజీ ఎమ్మెల్యే వర్మ






**కాకినాడ బ్యూరో ఇంచార్జ్ సిటిజన్ టైమ్స్ మార్చి 13**

పిఠాపురం మునిసిపాలిటీ మున్సిపల్ కళ్యాణ మండపం సాహస్ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సామర్థ్య నిర్మాణ శిక్షణ కార్యక్రమం పారిశుధ్య కార్మికులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ ఎస్ వి ఎస్ ఎన్ వర్మ విచ్చేశారు. ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ క్రమశిక్షణతో నేను కూర్చున్న కార్యకర్తలు సహకరించడం లేదని అందుకని ఈ ప్రోగ్రాం నుంచి వెళ్లిపోవడం జరుగుతుందని అన్నారు. అధికారులు పార్టీలకు ప్రాథమిక ఇవ్వాలని అది జనసేన అయినా బిజెపి అయినా టిడిపి అయినా అధికార ప్రతినిధులు ఫోటో ఉండాలని అది ప్రోటోకాల్ అని అన్నారు. ఈ ప్రోగ్రాం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఫోటో పెట్టలేదని దీనిపై కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటో లేకుండా కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తారు ఇది స్థానిక ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజవర్గంలో నియోజవర్గ నాయకులు చేస్తున్న పని .కూటమి ధర్మాన్ని కూడా పాటించని పరిస్థితిలో ఉన్నారని వర్మ అన్నారు.

# శాంతికి మూలం శ్రీ నూకాలమ్మ తల్లి...!

## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**విశాఖపట్నం,సిటిజన్ టైమ్స్, మార్చి 13:**

ప్రశాంతతకు, శాంతికి, ధైర్యానికి ప్రతిరూపం శ్రీ నూకాలమ్మ తల్లి అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి గ్రామదేవత శ్రీ నూకాలమ్మ ఉత్సవాలు సందర్భంగా ఉత్సవకమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా విచ్చేసి విడుదల చేసారు. ఎంవిపిలో ఉన్న ఎమ్మెల్యే నివాసం వద్ద జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ నూకాలమ్మ తల్లి అంటే ప్రజల గుండెచప్పుడు అని అన్నారు. అమ్మా అని పిలిస్తే పలికే కల్పతెరువు శ్రీ నూకాలమ్మ అమ్మవారని అన్నారు. ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడే ధైర్యశీలని, శాంతమూర్తికి ప్రతిరూపమని అన్నారు. భీమిలిలో స్వయంగా వెలసి 300 ఏళ్లుగా పరిసర ప్రాంత ప్రజలను కంటికి రెప్పలా కాపాడే అమ్మవారు కొలువై ఉన్న నియోజకవర్గంలో నేను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని ఎన్నికల ప్రచారంలో శ్రీ నూకాలమ్మ తల్లి ఆశీస్సులు తీసుకొని ప్రారంభిస్తానని గుర్తుచేసుకున్నారు. ఉత్సవాలు సజావుగా జరగాలని అందుకు కావలసిన ఏర్పాట్లు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశానని అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు గంటా నూకరాజు, మారోజు సత్యప్రసాద్(గొల్లబాబు), శిల్లా కరుణాకర్ రెడ్డి, గాడు యస్వంత్ కుమార్, ఉసిరికల బంగార్రాజు (తాతాజీ ) లు మాట్లాడుతూ మార్చి 17 నుండి 20వ తారీకు వరకు నాలుగురోజుల పాటు జరిగే ఉత్సవాల్లో నాలుగు స్టేజ్ లు ఏర్పాటు చేసామని రోజుకు నాలుగు కార్యక్రమాలు చొప్పున 11 స్టేజ్ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఊరేగింపు కూడా భారీస్థాయిలో ఉంటుందని భక్తులందరూ సహకరించి శ్రీ నూకాలమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా జరిపించడం కోసం అందరూ సహకరించాలని కోరారు. అదేవిదంగా శ్రీ అమ్మవారి దర్శనాలు మార్చి 18వ తారీకు నుండి ఉంటాయని భక్తులు సమన్వయం పాటించి అమ్మ ఆశీస్సులు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులకు, పోలీస్ వారికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ సభ్యులతో పాటు నియోజకవర్గం ఇంచార్జ్ చిక్కాల విజయ్ బాబు, రెండవ వార్డు కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మీ, భక్తులు మైలపల్లి షణ్ముఖరావు, గొలగాని నరేంద్రకుమార్, వాసుపల్లి కొండబాబు, కనకల అప్పలనాయుడు, వాడమొదలు సత్యారావు, కాసరపు ఎల్లాజీ, కంచెర్ల కామేష్, ముక్కి క్రిష్ణ,అర్ధపాకల గురునాధరావు, ప్రభాకర్ నాయుడు, వియ్యపు పోతురాజు, చిన్నిరాజు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ స్థాయి సంఘంలో అభివృద్ధి పనులకు ఆమోదం

### -విశాఖ నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ పీలా శ్రీనివాసరావు





**విశాఖపట్నం,సిటిజన్ టైమ్స్, మార్చి 13**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం సమావేశంలో పలు అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారని నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో అందరూ స్థాయి సభ్యులతో, జీవీఎంసీ అధికారులతో కలిసి స్థాయి సంఘశీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో ప్రధాన ఎజెండాలో 193 అంశాలు, 101 టేబుల్ అజెండా అంశాలతో పాటు మొత్తం 294 అంశాలు పొందుపరచగా, వాటిని స్థాయి సంఘం సభ్యులు క్షుణ్ణంగా చర్చించి ప్రధాన అజెండాలోని అన్ని అంశాలను ఆమోదించడం జరిగిందని, టేబుల్ అజెండాలో 101 అంశాలలో ఒక అంశం వాయిదా వేయగా మిగిలినవి ఆమోదించడం జరిగిందని మొత్తంగా 294 అంశాలలో 293 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారని స్థాయి సంఘం చైర్పర్సన్ తెలిపారు. అనంతరం స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ మేయర్ గా , స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ గా తను పదవిని చేపట్టిన నాటి నుండి విశాఖ నగర అభివృద్ధి దిశగా, అన్ని వార్డులలో ప్రజలకు కల్పించవలసిన మౌలిక వసతులు, రోడ్లు,కాలువలు, ఫుట్ పాతులు నిర్మాణాలు, మరమ్మత్తులు తదితర అభివృద్ధి పనులను కౌన్సిల్, స్టాండింగ్ కమిటీ సభ్యుల సహకారంతో మంజూరు చేసి విశాఖ నగర అభివృద్ధికి కృషి చేశామన్నారు. సహకరించిన జీవీఎంసీ కమిషనర్లకు, అధికారులకు, ఇంజనీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిల్ కాలం ముగిసిన తర్వాత కూడా వార్డులలో ప్రజల సమస్యలపై సభ్యులు సమర్పించబోవు రిప్రెజెంటేషన్లను పరిగణనలోనికి తీసుకొని జీవీఎంసీ అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించేలా సహకరించాలని చైర్ పర్సన్ అధికారులను కోరారు. ఈ సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈఎన్వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, కార్యదర్శి బివి రమణ, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్ శ్రీనివాసరావు,జోనల్ కమిషనర్లు,ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఎ.ఎమ్.ఒ.హెచ్ లు, , రెవెన్యూ అధికారులు, జీవీఎంసీ పరిపాలన విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పిచ్చుకల పరిరక్షణకు కృషి చేయాలి

### - పిచ్చుకలు గూడు పెట్టె గడ్డి ని కాపాడుకోవాలి - పశుపక్ష్యాదులు కోసం నీరు అందుబాటులో ఉంచాలి

### - కలుపు తీత రసాయనాలు నిషేధించాలి - జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 13:**

బంగారు పిచ్చుకల పరిరక్షణకు కృషి చేయాలి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం సబ్బవరం మండలం లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యా సంస్థలో ప్రిన్సిపాల్ సి హెచ్ కేశవరావు అధ్యక్షతన నిర్వహించిన పిచ్చుకల పరిరక్షణ కార్యక్రమంలో ముందుగా విద్యార్థులు బంగారు పిచ్చుకలను చూడటానికి పొలాల్లోకి వెళ్లి పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బంగారు పిచ్చుకలు పంటలను ఆశించిన



క్రిమి, కీటకాలను ఆహారంగా తీసుకుని పంటలకు, తద్వారా మానవాళికి ఉపకరిస్తాయి అన్నారు. అలాగే పిచ్చుకలు గూడు పెట్టె గడ్డి ని కాపాడుకోవాలి అని వివరించారు. రసాయన క్రిమి సంహారక మందులు, రసాయన కలుపు తీత మందులు బంగారు పిచ్చుకలకు మరణానికి కారణం అయ్యాయి అని పేర్కొన్నారు.అందకే ముందుగా రసాయన కలుపు తీత మందులు నిషేధించాలి అని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పశు పక్ష్యాదులు కోసం నీరు అందుబాటులో ఉంచాలన్నారు . సమస్త జీవరాశినీ కాపాడుకోవాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సి హెచ్ కేశవరావు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ పర్యావరణ హితంగా జీవించాలి అని కోరారు. తమ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, మొక్కలు పెంచడం కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది అన్నారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ ఇచ్చిన పర్యావరణ దినోత్సవాల కాలమానిని ఆధారంగా పర్యావరణ దినోత్సవాలు నిర్వహించుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ పి రాంబాబు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# రూ.4.10 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

### మంత్రి సుభాష్ కృషితో అభివృద్ధి వేగవంతం

### కె .గంగవరం మండలంలో బిటి రోడ్లకు శంకుస్థాపన చేసిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం




**కె గంగవరం, సిటిజన్ టైమ్స్ మార్చి 13**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. కె .గంగవరం మండలంలో రూ.4.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రెండు బిటి రోడ్లకు ఆయన శుక్రవారం ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులుతో కలిసి శంకుస్థాపన చేశారు.రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కోటిపల్లి - పిల్లంక రోడ్డు, రూ.1.10 కోట్లతో నిర్మించనున్న పామర్రు - ఉట్రుమిల్లి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి వల్ల నియోజకవర్గానికి భారీ స్థాయిలో నిధులు రావడం సాధ్యమైందన్నారు. గత 20 నెలల్లోనే సుమారు రూ.220 కోట్లకు పైగా నిధులు రప్పించి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారని పేర్కొన్నారు.రోడ్లు, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంపన నాగమణి, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, అమలాపురం పార్లమెంట్ కార్యదర్శి సిర్రా సురేష్,రేవు శ్రీను, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమాన్ని గత ప్రభుత్వం గాలికి వదిలేసింది

### ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్



**కే. గంగవరం సిటిజన్ టైమ్స్ మార్చి 13**

రామచంద్రపురం నియోజకవర్గం కే.గంగవరం మండలం దంగేరు గ్రామంలో అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ మూడో విడత నిధుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా రైతులకు ఆర్థిక వెన్నుదన్నుగా మార్కెట్ యార్డులను అభివృద్ధి చేశామని అన్నారు.గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున, వ్యవసాయ శాఖ ఏడి నాగకుమార్, ఏవోలు మణిదీప్, సద్గురుమూర్తి, స్వచ్ఛాంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, ఏఎంసీ డైరెక్టర్లు, ఎంపీపీ నాగమణి, కూటమి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు, లడ్డూ ప్రసాదాల విక్రయాలకు వేలం



**వి.ఆర్. పురం, మార్చి 13 (సిటిజన్ టైమ్స్)**

పోలవరం జిల్లా వి.ఆర్. పురం మండలం శ్రీరామగిరి పంచాయతీ పరిధిలోని శ్రీ సుందర సీతారామ స్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కొబ్బరికాయల విక్రయానికి బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్ పెందుర్తి సుదర్శన్, సర్పంచ్ పులి సంతోష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ సాయిబాబు నేతృత్వం వహించారు. ఈ వేలంలో కొబ్బరికాయల విక్రయ హక్కులను సీతంపేట గ్రామానికి చెందిన పెదపెట్ల పవన్ కళ్యాణ్ రూ.1,26,000కు దక్కించుకున్నారు. అలాగే ఆలయంలో లడ్డు ప్రసాదాల విక్రయ హక్కులను భద్రాచలం నకు చెందిన మాధవి రూ.50,000కు పొందారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిసెల దుర్గారావు, కూటమి నాయకులు బొర్రా నరేష్ కుమార్, బీరక సూర్యప్రకాశరావు, సీపీఎం నాయకులు కమ్మ చిచ్చు సత్యనారాయణ, గుండెపూడి లక్ష్మణరావు, నేర్రిబోయిన రాజు, జనసేన నాయకులు పెదపెట్ల పవన్ కళ్యాణ్, దేవాలయ అర్చకులు సౌమిత్రి పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కొండబాబు, వెంకన్న దొర, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రైతన్న మీకోసం అనే కార్యక్రమం ద్వారా 3వ విడత రైతులకు నగదు చెక్కుల పంపిణీ

**కాకినాడ బ్యూరో ఇన్చార్జ్ సిటిజన్ టైమ్స్ మార్చి 13**

పిఠాపురం నియోజకవర్గం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రైతన్న మీకోసం అనే కార్యక్రమం ద్వారా 3వ విడత రైతులకు నగదు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని లైవ్ ప్రోగ్రాం ద్వారా పిఠాపురం వ్యవసాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఠాపురం ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు,ఓదూరి కిషోర్, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ విచ్చేసారు.ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నుముకని మనం పది కాలాలపాటు ఆరోగ్యంగా ఉండాలంటే రైతు అహర్నిశలు కష్టపడాలని అలాంటి రైతుకు ఈరోజు కూటమి ప్రభుత్వం ద్వారా అన్నదాత సుఖీభవ పేరిట ఎకౌంట్లో నగదు జమ చేయడం సంవత్సరానికి 20,000 వేలు రూపాయలు మూడు దఫాలుగా రైతులకు ఇవ్వడం జరుగుతుందని తద్వారా ఆ రైతు పంట పొలాలకు కావలసిన రసాయనాలు కొనుగోలుకి పెట్టుబడికి ఉపయోగపడుతుందని తెలియజేశారు.రైతుల పక్షపాతి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ను రైతాంగం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, 10 సెంట్లు



ఉన్న రైతుకు ప్రతి ఒక్కరికి కూడా పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం వ్యవసాయ శాఖ ఏడి స్వాతి, పిఠాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, పిఠాపురం పట్టణ జనసేన పార్టీ అధ్యక్షురాలు డా చిక్కాల వరలక్ష్మి రమణారావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చల్ల లక్ష్మి,రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ కంచర్ల భవాని శంకర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దానం లాజర్ బాబు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, పిఠాపురం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కేతినీడి గౌరీ లక్ష్మి,ఉమ్మిడి అమలేశ్వరి,సత్యవేణి, పిఠాపురం పట్టణ జనసేన నాయకులు కొత్తెం సుందర్,పట్టణ వైస్ ప్రెసిడెంట్ బలిపల్లి అనిల్, బొజ్జ లోవరాజు, వెన్న చంద్రరావు,బాలిపల్లి రాంబాబు,తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల చర్యలు - స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు...



**శంఖవరం, సిటిజన్ టైమ్స్, మార్చ్ 13**

కాకినాడ జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించడంతో స్థానిక పోలీసులు చర్యలకు శ్రీకారం చుట్టారు. పెద్దాపురం ఇన్‌చార్జ్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ మరియు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ కే.వి. సత్యనారాయణ ఆదేశాలతో, ప్రత్తిపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. సూర్య అప్పారావు సూచనల మేరకు అన్నవరం ఎస్ఐ బి శ్రీహరి బాబు ఆధ్వర్యంలో అన్నవరం మరియు కత్తిపూడి ప్రాంతాలలో రోడ్డు భద్రతను మెరుగుపరిచే చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా అన్నవరం మరియు కత్తిపూడి ఆర్టీసీ బస్టాండ్‌ల ముందు వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించారు. గత ఏడాది కాలంలో ఈ ప్రాంతాల్లో వరుసగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగించింది. ముఖ్యంగా బస్టాండ్ ప్రాంతాల్లో వాహనాలు అధిక వేగంతో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా నమోదయ్యాయి. ఒక సంవత్సరం వ్యవధిలో ఈ ప్రాంతంలో మొత్తం 8 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, అందులో నలుగురు మృతి చెందడం, మరో 13 మంది గాయపడటం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ స్పీడ్ బ్రేకర్ల వల్ల వాహనాల వేగం తగ్గి, ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. పోలీసులు చేపట్టిన ఈ చర్యలను స్థానిక గ్రామస్తులు మరియు వాహనదారులు స్వాగతించారు. రోడ్డు భద్రత కోసం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు మేలు చేస్తుందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, కొత్తగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లను గమనించి వాహనాలను నెమ్మదిగా నడపాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా మాత్రమే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలని వారు కోరారు.

## ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేసేందుకే ప్రజాదర్బార్...

### చింతలూరులో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...

**ఆలమూరు సిటిజన్ టైమ్స్ మార్చి 13**

ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. మండలంలోని చింతలూరు నూకాలమ్మ ఆలయ ప్రాంగణంలో ఆయన శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రజల నుంచి వినతులు, అభ్యర్థనలు స్వీకరించారు. మొత్తం 32 వినతులు అందగా అందులో పలు సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజల నుంచి అందిన ప్రతీ వినతి పరిష్కారం అయ్యేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా దర్బార్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.



## లింగపాలెం ప్రమాదానికి సూచికగా గుండేరు వాగు వారధి



**లింగపాలెం (సిటిజన్ టైమ్స్ ) మార్చి 13**

ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ఆసన్నగూడెం కళ్ళచెరువు గ్రామాల మధ్య నిర్మించిన గుండేరు వాగు వారిది పూర్తిగా శిధిలమైన స్థితిలో ఉందని స్థానిక ప్రజలు శుక్రవారం తెలిపారు నిత్యం భారీ వాహనాల సైతం ప్రయాణించే మార్గమని తెలిపారు ఈ వారధికి 110 ఏళ్లకు పైన నిర్మించడంతో ఎప్పుడు ఏ ప్రమాదం వార్త వినాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు ప్రజల కోరిక మేరకు అధికారులు వెంటనే స్పందించి వారధి నిర్మించాలని ప్రజలు అధికారులు కోరుతున్నారు.

## హిందూ స్మశాన వాటిక వివాదమునకు తెరపడింది



**కలికిరి ప్రతినిధి మార్చి 13 సిటిజన్ టైమ్స్**

పీలేరు నియోజకవర్గంలోని కలికిరి మండలం మేడికుర్తి గ్రామం బహుద నది ఒడ్డున సర్వేనెంబర్ 191, 335 /5 భూమిలో హిందూ స్మశాన వాటిక వివాదం కొద్ది నెలలుగా పెండింగ్ లో ఉన్నదని అందరికీ తెలిసిన విషయమే. అయితే ఈ విషయమై మేడుకుర్తి గ్రామ ప్రజలు మండల తహశిల్దార్ కు ఫిర్యాదు చేసిన కారణంగా తహసీల్దార్ స్పందించి రెవెన్యూ అధికారులను శుక్రవారం సర్వే కొరకు పంపడం జరిగింది. గ్రామ రెవెన్యూ సిబ్బంది సదరు సర్వే నెంబర్లపై గ్రామ ప్రజల సమస్యలు సర్వే నిర్వహించి గ్రామ ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించారు. తదుపరి వివాదాలకు తావు లేకుండా పరిష్కార మార్గం చూపినందుకు మండల తహసిల్దార్ కు రెవెన్యూ సిబ్బందికి గ్రామ ప్రజలు అభినందనలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సలీం, విఆర్వో ప్రసాద్ రెడ్డి, వీఆర్ఏ మల్లికార్జున, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు సదుపాయం






**శ్రీశైలం, సిటిజెన్ టైమ్స్ మార్చి 13:**

ఉగాది మహోత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు క్షేత్రానికి చేరుకుంటున్నారు. భక్తులు సౌకర్యార్థం వారు దిగినచోటు నుంచి ఆయా ప్రదేశాలు వెళ్ళేందుకు దేవస్థానం ఉచిత బస్సు సదుపాయాన్ని కల్పించింది. ఈ బస్సులు కైలాసద్వారం నుండి శ్రీశైలం వరకు నడపబడుతున్నాయి. అదేవిధంగా నందిగుడి సర్కిల్ నుంచి ప్రారంభమై గణేశసదన్, సెంట్రల్ పార్కింగ్, విభూతిమఠం జంక్షన్, మల్లమ్మకన్నీరు, శివాజీస్ఫూర్తికేంద్రం, రుద్రాపార్కు, సిద్ధరామప్పకొలను, పాతాళగంగరోడ్డు, ప్రైవేటు సత్రాల మీదుగా మరల నందిగుడి సర్కిల్‌కు చేరుకుంటాయి. అలాగే భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని శిఖరేశ్వరం నుంచి కూడా బస్సును శ్రీశైలానికి బస్సును నడపబడుతున్నది. కాగా భక్తులరద్దీని బట్టి ఈ రోజు ( 13.03.2026) నుండి 15వ తేదీ వరకు 6 ఉచిత బస్సులు నడపబడుతున్నాయి. 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు కూడా ఎనిమిది బస్సులను నడపడం జరుగుతుంది.

# వేసవి పై జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం

## జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి





**అమలాపురం, సిటిజన్ టైమ్స్ మార్చి 13**

వేసవి ఉష్ణోగ్రతల తీవ్రత సమయంలో నీరు ఎక్కువగా తాగడం, ఎండలోకి తక్కువగా వెళ్లడం, తేలికపాటి దుస్తులు ధరించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు వేసవి ఉష్ణోగ్రతల పట్ల తీసుకోవ లసిన జాగ్రత్త చర్యలు, వివిధ ప్రాంతాలలో నెలకొల్పిన విగ్రహాలు మూలంగా నెలకొన్న కోర్టు కేసులు పరిష్కార స్థితిగతులు, మార్చి నెలలో జిల్లా వ్యాప్తంగా వివిధ దేవాలయాలలోని జాతరలు కళ్యాణం ఉత్సవాలలో భక్తుల భద్రత సౌకర్యాలు కల్పనపై జిల్లాస్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిట్ వేవ్స్ సందర్భంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటంతో ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆరోగ్య భద్రతకై తగు జాగ్రత్తలు పాటించేలా సమాజంలో విస్తృత అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. ఈ ఉష్ణోగ్రతలు అధిగమిం చేందుకై కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమన్నారు. తగినంత నీరు ద్రవ పదార్థాలు తీసుకోవడం రోజంతా ఎక్కువగా నీరు తాగాలన్నారు. దాహం లేకపోయినా కొద్దికొద్దిగా నీరు తాగడం మంచిదన్న విషయాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. కొబ్బరి నీరు, నిమ్మరసం, మజ్జిగ వంటి ద్రవపదా ర్థాలు తీసుకోవాలన్నారు మధ్యాహ్నపు ఎండలో బయటకు వెళ్లకుండా అవగాహన పెంపొందించాలన్నారు.ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎండలో బయటికి వెళ్లడం తగ్గించాలన్నారు. అత్యవసరమైతే టోపీ, గుడ్డ లేదా గొడుగు ఉప యోగించాలన్నారు తేలిక పాటి దుస్తులు ధరించాలన్నారు.కాటన్ బట్టలు వేసుకోవడం ఉత్తమమ న్నారు.పోషకాహారం తీసుకోవడంతో పాటుగా ఎక్కువగా పండ్లు, కూరగాయలు తినాలన్నా రు.చిన్నపిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీలు వేడి వల్ల త్వరగా ప్రభావితం అవుతారని.వారికి తరచు గా నీరు త్రాగించాలన్నారు .వడ దెబ్బ లక్షణాలు ఉంటే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలన్నారు. ఓ ఆర్ ఎస్ కొబ్బరి నీళ్లు నిమ్మరసం తీసుకోవడం మంచిదన్నారు. వైద్యశాఖ ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధం చేయడంతో పాటుగా పీహెచ్సీలో 2 పడకలు సిహెచ్సిలో 5 పడకలు ప్రాంతీయ ఆసుపత్రి లో 10 పడకలు వడదెబ్బ బాధితుల కొరకు ఏర్పాటు చేయాలన్నారు. వైద్య శాఖ ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. డిఎంహెచ్ఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాల న్నారు ప్రపంచ ఆరోగ్య సంస్థ నిషేధించిన ఓఆర్ ఎస్ ఎల్, ఈ ఆర్ ఎస్ ద్రావణాలు వాడరాదన్నారు. ఆర్డబ్ల్యూఎస్ మున్సి పల్ కమిషనర్లు వేసవి కార్యాచరణ ప్రణాళి కకు అనుగుణంగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపడంతో పాటు పంచాయతీలు ఎన్జీవోల సహకా రంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరాయంగా త్రాగునీరు సరఫరా చేయాలన్నారు. వాటర్ ట్యాంకులు నీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నశీ కాకుండా సిద్ధం చేసుకోవాలన్నారు. వేసవి ఉష్ణోగ్రతల తాపాన్ని అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యల పట్ల కరపత్రాలు గోడ పత్రికలు ముద్రించి విస్తృత ప్రచారం గావించాలన్నారు. విద్యా శాఖ పాఠశాలల్లో సమృ ద్ధిగా త్రాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. ఏపీ ఈపీడీసీఎల్ వారు లో వోల్టేజ్ సమస్య లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కొనసాగేలా విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. కార్మిక శాఖ కార్మికులతో సమావేశాలు నిర్వహించి వేసవి జాగ్రత్తల పట్ల అవగాహన పెంపొం దించాలన్నారు .అగ్నిమా పక శాఖ అగ్నిమాపక వాటర్ ఎక్విప్మెంట్ సిద్ధం చేసుకోవాలన్నారు. నరేగా పని క్షేత్రాలలో కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలన్నారు.మార్చి మాసంలో జరగబోవు చింతలూరు నూకాలమ్మ జాతర, ఉగాది ఉత్సవాలు వాడపల్లి అమలాపురం వెంకటేశ్వర స్వామి వాళ్ల కల్యాణోత్స వాలు భక్తుల తాకిడిక నుగుణంగా సౌకర్యాలు కల్పించి దేవదాయ ధర్మా దాయ శాఖ ప్రశాంతంగా వేడుకలు నిర్వహించుకునేలా చర్య లు గైకొనాలన్నారు. అల్లవరం రావులపాలెం కొమరాజు లంక గ్రామా లలో విగ్రహాలు ఏర్పాటుపై నెలకొన్న వివాదాల కోర్టు కేసుల స్థితిగతులపై సమీ క్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి టి ఎస్ ఆర్ కె ప్రసాద్ డి ఎం అండ్ హెచ్ ఓ: యం దుర్గారావు దొర, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వి సత్యనారాయణ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బివిసి భట్లపాలెంలో పాలిటెక్నిక్ ఉచిత కోచింగ్



**అమలాపురం సిటిజన్ టైమ్స్ మార్చ్ మార్చి 13**

బీవీసీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ భట్లపాలెం క్యాంపస్ నందు ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ ఏప్రిల్ 1 నుండి బివిసి భట్లపాలెం క్యాంపస్ నందు పాలిటెక్నిక్ ఉచిత కోచింగ్ సదుపాయం ఏర్పాటు చేయడం అయ్యినది. కావున ఈ సదుపాయం పదవ తరగతి విద్యార్థులు ఉపయోగించుకోవాలని కళాశాల యాజమాన్యం తెలియజేసారు.చక్కటి ఉపాధి అవకాశములు ఉన్న సాంకేతిక విద్య ను ఫీజు రియింబర్స్మెంట్ సౌకర్యం తో చదువు కునే అవకాశంను ఉపయోగించుకోవాలని తెలియజేసారు. అనుభవజ్ఞులు అయ్యిన ఉపాధ్యాయులు తో కోచింగ్ ఇప్పించడం జరుగుతుంది. ఇది పూర్తిగా ఉచితం అని తెలియజేసారు.సీట్లు పరిమితం కావున కళాశాలకు నేరుగా విచ్చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని గతం లో మన కళాశాలలో కోచింగ్ తీసుకున్న విద్యార్థులు మంచి ర్యాంకులు, ఉచిత సీట్లు సాధించారు.కావున ఈ సదవకాశం ఉపయోగించుకోవాలని మరిన్ని వివరములుకు 9347822861, 9505518252 సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

# శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి మహర్దశ

### పవన్ కళ్యాణ్ చొరవతో 50 లక్షలు నిధులు కేటాయింపు



**కాకినాడ బ్యూరో ఇన్చార్జ్ సిటిజన్ టైమ్స్ మార్చి 13**

పిఠాపురం పట్టణం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయానికి ఆలయ అభివృద్ధి నిమ్మితం పిఠాపురం శాసనసభ్యులుడిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ చొరవతో సుమారు 50 లక్షల నిధులు కేటాయించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.పెండింగ్ లో ఉన్న కళ్యాణ మండపం పూర్తి చేయడానికి, భక్తుల సౌకర్యార్థం ప్రదక్షణ చపట తూర్పు ఉత్తర దిక్కులో ఆలయ ముఖద్వారం (ఆర్చి ) మైనర్ రిపేర్సు బాత్రూములు ఆలయానికి రంగులు ప్రహరీ తదితర అభివృద్ధి పనులు చేయడానికి దేవస్థాన ఏ.ఈ రమేష్ ,అసిస్టెంట్ స్థపతి నాగేశ్వరావు దేవస్థానం అధికారుల సమక్షంలో కొలతలు తీసుకున్నారు.ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న కార్యనిర్వహణ అధికారిణి ధనలక్ష్మికి అర్చకులు విజయ జనార్ధనాచార్యులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్

### రైతులకు పెట్టుబడి సహాయం- ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు




**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ మార్చి 13**

నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమం ఘనంగా జరిగింది.లి కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో నిర్వహించిన "అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్" కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) పాల్గొని రైతులకు ఆర్థిక సహాయాన్ని లాంఛనంగా అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం సహాయంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఆర్థిక సహాయం అందిస్తూ రైతులకు మరింత మద్దతు కల్పిస్తోంది. ముమ్మిడివరం నియోజకవర్గంలో మొత్తం 23,555 మంది రైతులకు రూ. 13.06 కోట్ల ఆర్థిక సహాయం అందజేయబడుతుందని తెలిపారు. మండలాల వారీగా చూస్తే ఐ. పోలవరం మండలం -- 6197 మంది రైతులకు రూ.3.49 కోట్లు కాట్రేనికోన మండలం -- 5627 మంది రైతులకు రూ.3.08 కోట్లులి తాళ్లరేవు మండలం -- 4036 మంది రైతులకు రూ.2.33 కోట్లులి ముమ్మిడివరం మండలం -- 7695 మంది రైతులకు రూ.4.16 కోట్లు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు మొత్తం రూ.20,000 వరకు పెట్టుబడి సహాయం అందించబడుతుందని, ఇందులో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా రూ.6,000, రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000 అందిస్తున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు రైతు సోదర సోదరీమణులు రైతు కార్మికులు, కౌలు రైతులు మీడియా మిత్రులు అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్లకు నియామక పత్రాలు అందజేసిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం /అమరావతి సిటిజన్ టైమ్స్ మార్చి 13**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్మిక శాఖను మరింత బలోపేతం చేసే దిశగా కొత్తగా నియమితులైన 28 మంది అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు మరియు 3 మంది జూనియర్ అసిస్టెంట్లకు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. కార్మిక శాఖను సమర్థవంతంగా నడిపించడానికి, కార్మికులకు మెరుగైన సేవలు అందించడానికి కొత్తగా నియమితులైన అధికారులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. నూతనంగా నియమితులైన అధికారులందరికీ మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి సూచించారు. కార్మికుల హక్కులను రక్షించడం తమ ప్రధాన బాధ్యతగా భావించి విధులు నిర్వర్తించాలని అన్నారు. పరిశ్రమలు మరియు కార్మికుల మధ్య సమతుల్యతను కాపాడుతూ కార్మిక చట్టాల అమలులో పారదర్శకతతో వ్యవహరించాలని పేర్కొన్నారు. కార్మిక సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా అసంఘటిత కార్మికుల నమోదు మరియు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలులో అధికారులు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రతి జిల్లాలో కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా పని చేయాలని, కార్మికులకు న్యాయం జరిగేలా చట్టాల అమలులో కఠినంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. యువ అధికారులు తమ విధుల్లో నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధిలో కార్మికుల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్న మంత్రి, కార్మిక శాఖ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని అన్నారు. పరిశ్రమల అభివృద్ధి, కార్మిక సంక్షేమం రెండూ సమానంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ధర్మమని పేర్కొన్న మంత్రి, ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి నిరంతరం కట్టుబడి ఉందన్నారు. నూతనంగా నియమితులైన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ కమిషనర్ గంధం చంద్రుడు, జాయింట్ కమిషనర్ లక్ష్మీనారాయణ కొత్తగా నియామక పత్రాలు అందుకున్న ఏఎల్ఓ లు, అధికారులు పాల్గొన్నారు.

# మూడో విడత అన్నదాత సుఖీభవ




**లింగపాలెం ( సిటిజన్ టైమ్స్) మార్చి 13**

లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం లో మూడో విడత అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ప్రోగ్రామ్కి చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆదేశాల మేరకు పిలవగానే వచ్చినటువంటి రూరల్ టౌన్ నాయకులకు కార్యకర్తలకు కూటమి నాయకులకు చింతలపూడి నియోజకవర్గం ,ధర్మాజీగూడెంలో పీఎం కిసాన్--అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్ గారి ఆధ్వర్యంలో పాల్గొన్న చింతలపూడి టౌన్ ప్రెసిడెంట్ తాటి అప్పారావు గారు, తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు నత్త నాగేంద్ర గారు, ఏలూరు పార్లమెంట్ కో ఆర్డినేటర్ పల్లె మున్నా గారు,ర్ సెల్ టౌన్ అధ్యక్షులు దాసరి చంటి గారు, యోబు గారు, నాగేశ్వర్ గారు అందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపిన చింతలపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతం విష్ణుమూర్తి యాదవ్ గారు.

# అన్న దాత సుఖీభవ పిఎంకిసాన్

# రైతన్న మీ కోసం కార్యక్రమం....

**పిఠాపురం:సిటిజన్ టైమ్స్, మార్చి 13**




కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గం, పిఠాపురం పట్టణం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో,పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రైతన్న మీకోసం, అనే కార్యక్రమం ద్వారా మూడో విడత రైతులకు నగదు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని లైవ్ ప్రోగ్రాం ద్వారా పిఠాపురం వ్యవసాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఠాపురం ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి, (బాబు)ఓదూరి కిషోర్, ముఖ్య అతిథులుగా పాల్గొని, రైతులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నుముకని, మనం పది కాలాలపాటు ఆరోగ్యంగా ఉండాలంటే, రైతు అహర్నిశలు కష్టపడాలని,అలాంటి రైతుకు ఈరోజు కూటమి ప్రభుత్వం ద్వారా అన్నదాత సుఖీభవ పేరిట ఎకౌంట్లో నగదు జమ చేయడం, సంవత్సరానికి 20000 వేలు రూపాయలు మూడు దఫాలుగా రైతులకు ఇవ్వడం జరుగుతుందని, తద్వారా ఆ రైతు పంట పొలాలకు కావలసిన రసాయనాలు కొనుగోలుకి, పెట్టుబడికి,ఉపయోగపడుతుందని, తెలియజేశారు. రైతుల పక్షపాతి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ రైతాంగం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, 10 సెంట్లు ఉన్న రైతుకు ప్రతి ఒక్కరికి కూడా పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం వ్యవసాయ శాఖ ఏడి స్వాతి, పిఠాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, పిఠాపురం పట్టణ జనసేన పార్టీ అధ్యక్షురాలు డా. చిక్కాల వరలక్ష్మి రమణారావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చల్ల లక్ష్మి,రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ కంచర్ల భవాని శంకర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దానం లాజర్ బాబు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, పిఠాపురం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కేతినీడి గౌరీ లక్ష్మి,ఉమ్మిడి అమలేశ్వరి,సత్యవేణి, పిఠాపురం పట్టణ జనసేన నాయకులు కొత్తెం సుందర్,పట్టణ వైస్ ప్రెసిడెంట్ బలిపల్లి అనిల్, బొజ్జ లోవరాజు, వెన్న చంద్రరావు,బాలిపల్లి రాంబాబు,తదితరులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

# బండారులంకలో త్రాచుపాము హల్చల్

**అమలాపురం సిటిజన్ టైన్స్ మార్చి 13**

మండలంలోని బండారులంక గ్రామపంచాయతీ పరిధి చిన చంద్రపురంలో శుక్రవారం మధ్యాహ్నం లక్కింశెట్టి శ్రీవెంకటేశ్వరరావు ఇంట్లోకి 5అడుగుల గోధుమ త్రాచు ప్రవేశించి హల్చల్ చేసింది.వెంటనే స్థానికులు స్నేక్ క్యాచర్ జంపన గణేష్ వర్మకు సమాచారం అందించారు. వర్మ చాకచక్యంగా పామును బంధించి సురక్షిత ప్రాంతంలో విడిచి పెట్టేందుకు తీసుకు వెళ్లగా స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.



# పశు సంపద తోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం

## ఎమ్మెల్యే ఆనందరావు -సాకుర్రు గ్రామంలో ఘనంగా జాతీయ కృత్రిమ గర్భాధారణ లేగ దూడల అందాల పోటీలు









**అమలాపురం సిటిజన్ టైమ్స్ మార్చి 13**

రూరల్ మండలం సాకుర్రు గ్రామంలో నిర్వహించిన జాతీయ కృత్రిమ గర్భాధారణ అవగాహన సదస్సు, లేగ దూడల అందాల పోటీల కార్యక్రమంలో అమలాపురం శాసనసభ్యులు శఅయితాబత్తుల ఆనందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన లేగ దూడల ప్రదర్శన ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పశు సంపదను కాపాడుకోవడం ద్వారానే స్వచ్ఛమైన పాలు పొంది, కల్తీని నివారించవచ్చునని తెలియజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతను కొనియాడుతూ, పశుపోషణను లాభసాటిగా మార్చేందుకు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన "పశువులకు హాస్టల్ సౌకర్యం" వంటి విప్లవాత్మక పథకాల గురించి ప్రజలకు వివరించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మన ప్రభుత్వం, పశువుల సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని కొనియాడారు. సాకుర్రు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు వెచ్చించి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం, లేగ దూడల అందాల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే పురస్కారాలు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డిసిఎంఎస్ చైర్మన్ చంద్రమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి, పొలమూరి ధర్మపాల్ స్థానిక ప్రజాప్రతినిధులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, కూటమి నాయకులు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ మార్చి 13**

గిద్దలూరు పట్టణంలోని షాదిఖానా ఫంక్షన్ హాల్ లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షానేషా వలి ఆహ్వానం మేరకు నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఉపవాసం (రోజ) ఉన్న ముస్లిం సోదరులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో అన్ని మతాల మధ్య సౌభ్రాతృత్వం, ఐక్యత కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, కౌన్సిలర్ లు , వార్డు ఇంచార్జ్ లు,పార్టీ నాయకులు తదితరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

# వృద్ధుని ఆచూకీ కనిపెట్టి కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 13**

పి.ఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వృద్ధుడు కనిపించడం లేదని అతని కుటుంబసభ్యులు డయల్ 112 కి కాల్ చేసి తెలియజేయడంతో, వారు వెంటనే పి.ఎం పాలెం పోలీసులను అప్రమత్తం చేయడంతో, వారు అతని ఆచూకీ కోసం విస్తృతంగా గాలించి రెండు గంటలు వ్యవధిలో అతని ఆచూకీ కనుగొని కుటుంబసభ్యులకు అప్పగించడం జరిగింది. డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ పి.ఎం పాలెం పోలీసులను అభినందించారు.

# రవీంద్ర విద్యా సంస్థల ఆధ్వర్యంలో కవయిత్రి మొల్ల జయంతోత్సవం

**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ మార్చి 13**

తొలి తరం తెలుగు కవయిత్రులలో ఒకరు,, మొల్ల రామాయణం కవయిత్రి ఆతుకూరి మొల్ల జయంతోత్సవ వేడుక ముమ్మిడివరం రవీంద్ర విద్యా సంస్థల ప్రాంగణం లో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రవీంద్ర విద్యా సంస్థల అధినేత లక్ష్మీ శ్రీనివాసన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తెలుగు అధ్యాపకులు పి . విజయ కుమార్, మొల్ల రామాయణం విశిష్టత - నేటి తరానికి మార్గ నిర్దేశకత్వం ,విలువలు గూర్చి ప్రసంగించారు. విశిష్ట అతిథి గా ప్రముఖ కవి,విశ్రాంత ఉపాధ్యాయులువిత్తనాల వర ప్రసాదరావు మొల్ల రామాయణం ఔన్నత్యం గూర్చి వివరించారు. విద్యార్థినీ, విద్యార్థులు పి . లక్ష్మీ పూర్ణిమ, ఆర్.రఘురామ్ రామాయణం ఆవశ్యకత,మొల్ల కవితా తత్వం పై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పొత్తూరి, వి.వి ఎస్ మూర్తి రాజు, తెలుగు ఉపాధ్యాయులు కే. నాగ సూర్య ప్రసాద్, కే. అమ్మాజి, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# కాకినాడ జిల్లాలో 1,50,475 మంది రైతుల ఖాతాల్లో రూ.84.80 కోట్లు జమ

**అన్నదాత సుఖీభవ కింద 1,50,475 మందికి రూ.60.19 కోట్లు**

**పీఎం కిసాన్ పథకం కింద 1,23,045 మందికి రూ.24.61 కోట్లు..**

**రైతులు హార్టికల్చర్ పంటలు, ప్రకృతి వ్యవసాయం పైన దృష్టి సారించాలి.. - జిల్లా కలెక్టర్ షణ్మోహన్**




**కాకినాడ సిటిజన్ టైమ్స్ మార్చి 13**

రైతులకు ప్రభుత్వం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ యోజన పథకాల కింద గణనీయమైన ఆర్థిక సహాయం రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని, ఈ ఆర్థిక సహాయాన్ని రైతులందరూ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. శుక్రవారం పెదపూడి మండలం, కరకుదురు గ్రామం రైతు సేవా కేంద్రంలోని "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం" 3వ విడత ప్రారంభోత్సవం కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ను రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రైతుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేయడం జరిగింది. వివిధ నియోజక వర్గాల పరిధిలో స్థానిక శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు సమక్షంలో అదే విధంగా రైతు సేవా కేంద్రాల స్థాయిలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు.

గన్నవరం నియోజకవర్గం సూరంపల్లిలో పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొనగా,పీఎం కిసాన్ నిధులు విడుదల సందర్భంగా గౌహతి నుంచి ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమాన్ని వర్చువల్ గా వీక్షించారు. ప్రధాని ప్రసంగం అనంతరం రైతులను ఉద్దేశించి సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. అనంతరం కాకినాడ జిల్లాకు సంబంధించి అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ 3వ విడత కింద 1,50, 475 మంది రైతులకు రూ.84.80 కోట్లతో కూడిన మెగా చెక్కును స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు చేతులు మీదుగా రైతులకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నేడు విడుదల చేసిన అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ ఆర్థిక సహాయం రబీ సీజన్ లో రైతులకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఆర్థిక సహాయం అత్యంత పారదర్శకంగా రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో రానున్న రోజుల్లో మరింతమంది రైతులు హార్టికల్చర్ పంటల సాగుపైన, ప్రకృతి వ్యవసాయం పైన ప్రధానంగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇందుకు జిల్లాలోని రైతాంగానికి పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కరకుదురు గ్రామంలో రైతు సేవ కేంద్రం పరిధిలో 553 మంది రైతులకు అన్నదాత సుఖీభవ-పీఎం కిషన్ లబ్దిచేకూరింది.

**నియోజకవర్గం వారిగా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ లబ్ధి వివరాలు..**

కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 10,076 మంది రైతులకు రూ.5.82 కోట్లు, అలాగే పీఎం కిసాన్ యోజన కింద 8,952 మంది రైతులకు రూ.1.79 కోట్లు, కాకినాడ (అర్బన్) నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ పథకం కింద 111 మంది రైతులకు రూ.0.07 కోట్లు జమ కాగా, పీఎం కిసాన్ యోజన కింద 133 మంది రైతులకు రూ.0.03 కోట్లు జమయ్యాయి. పిఠాపురం నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ కింద 23,105 మంది రైతులకు రూ.12.71 కోట్లు,పీఎం కిసాన్ కింద 17,347 మంది రైతులకు రూ.3.47 కోట్లు జమయ్యాయి.తుని నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం 27,617 మంది రైతులకు రూ.15.31 కోట్లు జమయ్యాయి. పీఎం కిసాన్ యోజన కింద 21,304 మంది రైతులకు రూ.4.26 కోట్లు జమయ్యాయి. ప్రత్తిపాడు నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ కింద 31,634 మంది రైతులకు రూ.17.66 కోట్లు జమ కాగా, పీఎం కిసాన్ కింద 25,026 మంది రైతులకు రూ.5.01 కోట్లు జమయ్యాయి. పెద్దాపురం నియోజకవర్గంలో 14,921 మంది రైతులకు రూ.8.53 కోట్లు చొప్పున అన్నదాత సుఖీభవ పథకం కింద జమయ్యాయి. పీఎం కిసాన్ యోజన కింద 12,791 మంది రైతులకు రూ.2.56 కోట్లు జమయ్యాయి. జగ్గంపేట నియోజకవర్గంలో 23,115 మంది రైతులకు రూ.13.24 కోట్లు అన్నదాత సుఖీభవ పథకం జమయ్యాయి. అలాగే పీఎం కిసాన్ యోజన 19,953 మంది రైతులకు రూ.3.99 కోట్లు జమయ్యాయి. ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని తాళ్ళరేవు మండలంలో 4,036 మంది రైతులకు రూ.2.33 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకం కింద జమయ్యాయి. అలాగే పీఎం కిసాన్ యోజన కింద 3,579 మంది రైతులకు రూ.0.72 కోట్లు జమయ్యాయి. అనపర్తి నియోజకవర్గం పరిధిలో పెదపూడి మండలం లో 6,996 మంది రైతులకు రూ.4.04 కోట్లు అన్నదాత సుఖీభవ పథకం కింద జమయ్యాయి. అలాగే పీఎం కిసాన్ యోజన కింద 6,230 మంది రైతులకు రూ.1.25 కోట్లు జమ చేశారు. రామచంద్రాపురం నియోజకవర్గం పరిధిలోనీ కాజులూరు మండలంలో 8,865 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.5.09 కోట్ల ఆర్థిక సహాయం అందింది.పీఎం కిసాన్ కింద 7,730 మంది రైతులకు రూ.1.55 కోట్లు జమ అయ్యింది. మొత్తంగా కాకినాడ జిల్లా పరిధిలో పీఎం కిసాన్ యోజన కింద 1,23,045 మంది రైతులకు రూ.24.61 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకం కింద 1,50,475 మంది రైతులకు రూ.60.18 కోట్లు జమ కాగా, ఈ రెండు పథకాల ద్వారా కలిపి రైతులకు మొత్తం రూ. 84.80 కోట్ల ఆర్థిక సహాయం అందినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ కె.దుర్గాలక్ష్మి, ఏఓ ఎన్.సత్యప్రసాద్, పెదపూడి మండలం తహసీల్దార్ పీవీ. సీతాపతి రావు, ఎంపీడీవో నరేంద్ర రెడ్డి, డిసి చైర్మన్ సానా శ్రీనివాసరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ సింగినీడి నాగ తిరుపతిరావు, బిజెపి నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు, జనసేన ప్రతినిధులు పాఠశెట్టి కాశీరాణి, పాఠంశెట్టి త్రిమూర్తులు, కరకుదురు వీఏఏ ఎండీ అఫ్జల్ హుస్సేన్, గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నియమ నిబంధనలను పాటించకపోతే చర్యలు తప్పవు

**పొదిలి సీఐ రాజేష్ కుమార్**



**పొదిలి, సిటిజన్ టైమ్స్ మార్చి 13**

వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను పాటించకపోతే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం రాత్రి ఆయన పట్టణంలోని పెద్ద బస్టాండ్ సెంటర్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజేష్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు వాహనాల్లో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలన్నారు. అలాగే హెల్మెట్ ను తప్పనిసరిగా ఉపయోగించాలని ఆయన సూచించారు. వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను పాటించడం ద్వారా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సిఐ రాజేష్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఎస్ ఐ రాజేష్, ఏ ఎస్ ఐ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు


**- పెద్దమసీదులో విందు కార్యక్రమం**

**-ముస్లిం సోదరులతో కలిసి దువా చేసిన ఎమ్మెల్యే**

**-స్వయంగా వడ్డించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు**

**-భారీగా తరలివచ్చిన ముస్లింలు, నేతలు,కార్యకర్తలు**





**కందుకూరు, సిటిజన్ టైమ్స్ మార్చి 13**

రంజాన్ పండుగను పురస్కరించుకుని, కందుకూరు పట్టణంలోని ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పెద్ద మసీదులో దువా తరువాత, ముస్లిం కుటుంబాలకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి ఖర్జూరాలు తినిపించి ఉపవాసాన్ని ముగింప చేశారు. అందరినీ పేరుపేరునా పలకరిస్తూ, వారికి స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, టిడిపి నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. రంజాన్ పండుగను ముస్లింలు అత్యంత పవిత్రంగా భావిస్తుంటారని, 40 రోజులపాటు కఠిన నియమాలతో ఉపవాసాలు ఉండడం గొప్ప విషయమని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. గత ఎన్నికల్లో ముస్లిం సోదర సోదరీమణులు అందించిన సహకారాన్ని తాను ఎప్పటికీ మరిచిపోనని తెలిపారు. మసీదు, ఈద్గా, ఖబరస్తాన్ లాంటి చోట్ల అభివృద్ధి కార్యక్రమాల కోసం నిధులు కేటాయిస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, షేక్ మున్న, షేక్ రూబీ, షేక్ సలాం, ముస్లిం మత పెద్దలు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ మొల్ల జయంతి నిర్వహించిన బీజేపీ నాయకులు



**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ మార్చి 13**

గిద్దలూరు భారతీయ జనతా పార్టీ జాతీయ రాష్ట్ర జిల్లా అధ్యక్షులు, జిల్లా ఓ బి సి మోర్చా అధ్యక్షులు దండు శ్రీనివాసులు ఆదేశాల మేరకు బిజెపి నాయకులు ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో లో పట్టణ కుమ్మరి ఆమము కట్ట దగ్గర మొల్ల జయంతి సందర్భంగా సామాజిక సభ్యుల మధ్య ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా జిల్లా జనరల్ సెక్రటరీ డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ కృష్ణ దేవారాయలు పరిపాలన కాలము లో రామాయణం ను సంస్కృతము నుండి తెలుగు లో అనువాదం చేశారని, కడపజిల్లా గోపవరం గ్రామానికి చెందిన కేశన్న కుమార్తే అని వారి జయంతి నిర్వహించుకోవడం శుభపరిణామము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకట రామాంజనేయులు, మాజీ ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి బాదుల్ల, రంగస్వామి దేవస్థానము సభ్యులు కొప్పుల నరసింహులు, పాతాల నాగేశ్వర స్వామి దేవస్థాన సభ్యులు రా చర్ల కాసులు, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, జిల్లా ఓ బి సి మోర్చా కార్య వర్గ సభ్యులు నున్నా వీర చక్రము, సీనియర్ నాయకులు శివాపురం రవి కుమార్, సీనియర్ నాయకులు మునగనూరి రామకృష్ణ పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ల పంపిణీ సమన్వయం కోసం స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలి

### తహసిల్దార్ ను వినతి పత్రం అందజేసిన ఇండియన్ గ్యాస్ ప్రతినిధి మునీర్



**పొదిలి, సిటిజన్ టైమ్స్ మార్చి 13**

ప్రస్తుతం పరిస్థితుల్లో వివిధ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల బట్టి గ్యాస్ సిలిండర్ వినియోగదారులు బుకింగ్ కోసం ఎగబడటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అందువల్ల గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని సమన్వయం పరిచేందుకు తమ ఏజెన్సీకి ఒక స్పెషల్ ఆఫీసర్ ను ఏర్పాటు చేయాలని పొదిలి ఇండియన్ గ్యాస్ ప్రతినిధి ముల్లా మునీర్ తాసిల్దార్ కు ఒక వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు ఆయన మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణారెడ్డిని కలసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ కృష్ణారెడ్డి ఈ విషయాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రజా దర్బార్ పై ప్రజలకు నమ్మకం పెరిగింది

### టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు




**యర్రగొండపాలెం, సిటిజన్ టైమ్స్ మార్చి 13**

ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం పైప్రజలకు నమ్మకం పెరిగిందని, ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతున్నాయని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమంలొ ఆయన పాల్గొని ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వంలో అనేక వ్యవస్థలు ఉన్నాయని, ప్రజలు ఆయా సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టు తిరగకుండా అధికారులను ఒక చోటికిచేర్చి వెను వెంటనే సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం ప్రజల అర్జీలను బుట్టదాఖలు చేసేదని, కూటమి ప్రభుత్వం జవాబు దారి తనంగా నిలిచిందని ప్రజా సంక్షేమం, అభివృద్ధి ప్రధాన అజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజా దర్బార్ లొ వచ్చిన అర్జీలను పరిశీలించి త్వరగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలొ ఎ యంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లికార్జున, నాయకులు వేగినాటి శ్రీనివాస్, బోగోలు సుబ్బారెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఇస్మాయిల్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రానికి దాతల సహాయం

**పుల్లల చెరువు, సిటిజన్ టైమ్స్ మార్చి 13**

పుల్లల చెరువు మండలంలోని ముటుకుల గ్రామంలో ఉన్న ముటుకుల–3 అంగన్‌వాడీ కేంద్రానికి గ్రామ దాతలు ముందుకు వచ్చి అవసరమైన సామగ్రిని అందజేశారు.గ్రామానికి చెందిన గుంజి కిష్టయ్య,గోవిందమ్మ దంపతులు చిన్నారుల ఉపయోగార్థం ఒక బీరువాను అంగన్‌వాడీ కేంద్రానికి బహుమతిగా అందించారు.అలాగే బండారు కిష్టయ్య,లక్ష్మమ్మ దంపతులు పిల్లలు చదువుకునే పుస్తకాలను సక్రమంగా ఉంచుకునేందుకు ఒక బుక్ ర్యాక్‌ను విరాళంగా అందజేశారు.దాతలు అందించిన ఈ బీరువా, బుక్ ర్యాక్‌లతో అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల పుస్తకాలు, ఆటబొమ్మలు మరియు ఇతర విద్యాసంబంధిత సామగ్రిని భద్రపరచుకునే అవకాశం కలిగిందని అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు. ఇప్పటివరకు పిల్లల పుస్తకాలు, ఆట వస్తువులు మరియు విద్యా సామగ్రిని నిల్వ చేసేందుకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో కొంత ఇబ్బంది ఎదురయ్యేదని, ఇప్పుడు దాతల సహకారంతో ఆ సమస్య కొంతవరకు పరిష్కారమైందని వారు అన్నారు.గ్రామంలోని చిన్నారుల విద్యాభివృద్ధి కోసం దాతలు చూపుతున్న సేవాభావం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడుతున్నారు.చిన్నారుల భవిష్యత్తు దృష్ట్యా అంగన్‌వాడీ కేంద్రాలకు ఇలాంటి సహాయాలు ఎంతో అవసరమని, గ్రామంలో సామాజిక సేవాభావం కలిగిన వారు ముందుకు రావడం మంచి పరిణామమని తెలిపారు. ఈ చర్య ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని గ్రామ



పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్త పోట్ల మల్లేశ్వరి దేవి మాట్లాడుతూ గ్రామంలోని చిన్నారుల అభివృద్ధి కోసం దాతలు ముందుకు వచ్చి సహకరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు విద్య, పోషణతో పాటు ప్రాథమిక అలవాట్లను నేర్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందుకు అవసరమైన సామగ్రి అందుబాటులో ఉండటం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆమె తెలిపారు. భవిష్యత్తులో కూడా



గ్రామంలోని ఇతర దాతలు, సామాజిక సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు వచ్చి అంగన్‌వాడీ కేంద్రానికి అవసరమైన వస్తువులు, విద్యా సామగ్రి అందించాలని ఆమె కోరారు. సమాజం నుంచి ఇలాంటి సహకారం అందితే గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల విద్యా అభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని ఆమె పేర్కొన్నారు. గ్రామ దాతలు చూపుతున్న సేవా స్పూర్తి మరింత మందికి ప్రేరణగా నిలిచి, చిన్నారుల అభివృద్ధికి దోహదపడాలని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రసిద్ధ తెలుగు కవయిత్రి ఆటూకూరి మొల్లమాంబ జయంతి వేడుకలు

### ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర బి.సి.సంక్షేమ సంఘము మహిళ విభాగపు ప్రధాన కార్యదర్శి జాడి.శ్వేత



**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ మార్చి 13**

ఆటూకూరి మొల్ల (మొల్లమాంబ) 586 వ జయంతి వేడుకలు గిద్దలూరు పట్టణంలోని స్ప్రింగ్ బోర్డ్ స్కూల్ లో రాష్ట్ర బి.సి.సంక్షేమ సంఘము మహిళ విభాగ ప్రధాన కార్యదర్శి జాడి. శ్వేత నిర్వహించి కవయిత్రి మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... 16వ, శతాబ్దపు ప్రసిద్ధ తెలుగు కవయిత్రి, ఈమె సరళమైన, రమణీయమైన శైలిలో 'మొల్ల రామాయణం' రచించారని. కుమ్మరి కులానికి చెందిన ఈమె, కడప జిల్లా గోపవరంలో జన్మించారన్నారు. శ్రీ కృష్ణదేవరాయల కాలానికి చెందినవారని. మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన మొల్ల, తొలి తెలుగు కవయిత్రిగా గుర్తింపు పొందారన్నారు. మొల్ల రామాయణాన్ని అతి సరళమైన తెలుగులో రచించి పండితుల చేత సైతం ప్రశంసించబడిన 'మొల్ల రామాయణం' చాలా ప్రసిద్ధి చెందిందని.నిరుపేద కుమ్మరి కుటుంబంలో జన్మించినా, తన కవితా శక్తితో గొప్ప స్థానాన్ని పొందారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఈమె జయంతిని ఘనంగా నిర్వహిస్తారన్నారు. తెలుగు సాహిత్య చరిత్రలో మహిళా కవులలో మొల్లమాంబకు అత్యున్నత స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్ప్రింగ్ బోర్డ్ స్కూల్ డైరెక్టర్ పి.మణి చైతన్య, 139 కులాల రాష్ట్ర జనరల్ సెక్రటర్ ఓ.వెంకటయ్య యాదవ్,గిద్దలూరు పట్టణ బీ.సీ.సంక్షేమ సంఘము అధ్యక్షుడు, శాలివాహన నాయకులు అద్దంకి. మధుసూధనరావు, శాలివాహన నాయకులు రాజారావు శంకర్,యడవల్లి.వెంకట నారాయణ, దగ్గుపాటి. శేఖర్,స్వర్ణపాటి. వెంకట కళ్యాణ్,బి.సి. మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షకు 22 మంది గైర్హాజరు

### స్క్వాడ్ బృందం తనిఖీ

**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ మార్చి 13**

ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల్లో భాగంగా 16 వరోజు శుక్రవారంనాడు రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్ష నిర్వహించబడింది. భౌతిక శాస్త్రం –2 నిర్వహించబడింది. పరీక్ష కేంద్రాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ కొండా సత్యరామిరెడ్డి బృందం, కస్టోడియన్ వి. పూర్ణ చంద్రుడు తనిఖీ నిర్వహించారు. పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు ఎం. మురళీకృష్ణ,ఎ.అల్లూరయ్య,ఆర్. శిరీష కుమారి హాజరు వివరాలను తెలిపారు. పట్టణములోని మూడు పరీక్ష కేంద్రాలకు 494 మంది హాజరవ్వాల్సి ఉండగా 472 మంది హాజరు కాగా 22 మంది గైర్హాజరయ్యారు. కేంద్రాల వారీగా వివరాలిలా ఉన్నాయి. శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో 95 మందికి 93 మంది హాజరు కాగా ఇద్దరు గైర్హాజరయ్యారు. శ్రీ జీవనజ్యోతి జూనియర్ కళాశాలలో 237 మందికి 229 మంది హాజరు కాగా 8 మంది గైర్హాజరయ్యారు.సాహితి జూనియర్ కళాశాలలో 162 మందికి గాను 150 మంది హాజరై,12మంది గైర్హాజరయ్యారు.

# విద్యార్థులు ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులు కావలి



**యర్రగొండపాలెం, సిటిజన్ టైమ్స్ మార్చి 13**

తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను శ్రద్ధగా మేధస్సులో నింపుకుని పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సార్డ్స్ ఎపియం మందా మరియబాబు అన్నారు.మండలంలోని వీరభద్రపురం హైస్కూల్లో ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు 70 మందికి పరీక్ష అట్టలను పంపిణి చేసారు.సార్డ్స్ బలప్రకాశం ప్రాజెక్ట్ కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమన్ని నిర్వహించారు. వెనుకబడిన యస్సి, ఎస్టీ బీసీ. మైనారిటీ లను దృష్టిలో పెట్టుకొని సహాయ సహకారాలు విద్యార్థులకు అందించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు విద్యర్థులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

### ఎంఈఓ రాజాల కొండారెడ్డి



**సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్ మార్చి 13**

మండలంలోని ముండ్లపాడు ఆదర్శ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామానికి చెందిన తోట శ్రీనివాసులు పాఠశాలలో సమావేశాలకు మరియు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సుమారు రూ.25 వేల విలువ చేసే సౌండ్ సిస్టమ్ ను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ రాజాల కొండారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె చెన్నయ్య దాతను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పాఠశాలల్లో ముండ్లపాడు ఆదర్శ పాఠశాలకు దాతల సహకారం అధికంగా లభించడం ఆనందదాయకమని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలకు రంగులు వేయించి సహకరించిన గ్రామానికి చెందిన పులి రామచంద్రారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సి.ఎస్.పురం ఎస్టీ ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంటోనీ మాట్లాడుతూ పులి రామచంద్రారెడ్డి తన సొంత గ్రామానికే కాకుండా మండలంలోని విద్యార్థుల ప్రోత్సాహానికి కూడా ముందుండటం అభినందనీయమన్నారు.మండలంలోని ప్రతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు వరుసగా రూ.15,000 /- లు, రూ.10,000/- లు, రూ.5,000/- లు నగదు ను అందిస్తానని ప్రకటించడం విద్యార్థులకు ప్రోత్సాహకరమని కొనియాడారు. పులి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె చెన్నయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం ఎంతో ప్రోత్సాహకరమని అన్నారు ఈ కార్యక్రమంలో సి ఎస్ పురం ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ ఆంటోనీ, పాఠశాల మాజీ చైర్మన్ పులి రామచంద్రారెడ్డి, దాత తోట శ్రీనివాసులు, నారపరెడ్డి మాలకొండ రెడ్డి, యడ్ల ప్రసంగి, దర్శి రాజా, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కెజిబివి విద్యార్థినీలకు పరీక్షా సామాగ్రి పంపిణీ



**సి.ఎస్.పురం, సిటిజన్ టైమ్స్ మార్చి 13**

మండల కేంద్రంలోని సి.ఎస్.పురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో పదో తరగతి చదువుతూ పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీలకు శుక్రవారం దర్శిగుంటపేట గ్రామానికి చెందిన నేదురుమల్లి మనోరమ్మ జ్ఞాపకార్థంగా ఆమె కుటుంబ సభ్యులు నేదురుమల్లి కిరణ్, నేదురుమల్లి ఐజాక్ పెన్నులు, పెన్సిళ్లు, జామెంట్రీ బాక్సులు తదితర పరీక్షలకు అవసరమైన సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ రేష్మ మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలు విద్యార్థినీలకు ఎంతో కీలకమని, పరీక్షల సమయంలో అవసరమైన సామాగ్రిని అందించి సహకరించిన దాతలను అభినందించారు విద్యార్థినీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి విద్యాలయ సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# పేద ముస్లిం కుటుంబాలకు చేయూత

**కంభం, సిటిజన్ టైమ్స్ మార్చి 13**

పవిత్ర రమజాన్ మాసం సందర్భంగా పేదరికం వలన ప్రతిపైనవాడు పండుగ సంతోషాన్ని కోల్పోరాదు అన్న మొహమ్మద్ ప్రవక్త ప్రవచనాన్ని ఆదర్శంగా తీసుకొని గత 14 సంవత్సరాలుగా కంభం పట్టణంలోని చిన్న మసీదు వారి ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచిత జకాత్ కిట్ల పంపిణీ చేశారు. చిన్న మసీదు వారు దాదాపు రూ. 2,40,000 రూపాయల జకాత్ నిధుల తో 200 మంది ముస్లిం పేదవారికి రంజాన్ పండుగ నేపథ్యంలో 19 రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను తయారు చేసి అందజేయడం జరిగింది. నేల మీద ఉన్న వారిపై దయ చూపితే, ఆకాశంలోని వారు తమపై కరుణ చూపుతాడు అన్న దివ్య ఖురాన్ సూక్తిని అనుసరించి ప్రతి యేటా తాము నిర్వహించే ఈ కార్యక్రమం తమకు ఎంతో ఆత్మ సంతృప్తిని కలుగజేస్తుంది అని మసీదు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న మసీదు అధ్యక్షుడు డిష్ మున్నా,మహబూబ్ బేగ్, హఫీజ్ హంజా, మౌలానా ఆదిల్,అత్తార్ షేక్



హుస్సేన్(దాదా), బాజీద్ బాషా,మహబూబ్ ఖాన్,, షాకీర్,రఫీ మరి కొంత మంది ముస్లిం యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ వేళ హీట్ పుట్టిస్తున్న ప్రభాస్ బ్యూటీ!





ప్రస్తుతం రిద్ధీ కుమార్ షేర్ చేసిన ఈ ఫోటోలు, ఇచ్చిన క్యాప్షన్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. మహారాష్ట్రలోని షిర్డి సమీపంలో ఉన్న కోపర్గావ్ ప్రాంతంలో ఒక సైనిక కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి భారత సైన్యంలో అధికారి కాగా, ఈమె పూణేలోని ఫెర్గ్యూసన్ కళాశాల నుండి తత్వశాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీ అందుకుంది. సినిమాలోకి రాకముందు మోడల్ గా పనిచేసిన ఈమె.. పలు ఫ్యాషన్ షోలు , ప్రాంతీయ అందాల పోటీల్లో పాల్గొనింది. 2018లో రాజ్ తరుణ్ సరసన లవర్ అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె.. ఆ తర్వాత విరాజ్ అశ్విని సరసన అనగనగా ఓ ప్రేమ కథలో కనిపించింది.ఇకపోతే ప్రసిద్ధ క్యాడ్బరీ డైరీ మిల్క్ యాడ్ లో కూడా కనిపించిన రిద్ధీ ఇటీవల ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ది రాజా సాబ్ సినిమాలో హీరోయిన్ గా నటించి ఆకట్టుకుంది. ఇందులో రిద్ధీ తో పాటు నిధి అగర్వాల్ , మాళవిక మోహనన్ కూడా నటించిన విషయం తెలిసిందే. అటు టెలివిజన్ సిరీస్ లలో కూడా నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది రిద్ధీ కుమార్.



సీజన్ కి తగ్గట్టుగా ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి అటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ మరింత క్రేజ్ దక్కించుకుంటున్నారు సెలబ్రిటీలు. ముఖ్యంగా అకౌంట్ ఉంటే చాలు తమ అందాలు ఆరబోస్తూ.. అటు దర్శక నిర్మాతల కంట్లో కూడా పడుతున్నారని చెప్పాలి. ఈ క్రమంలోనే ఎంతోమంది హీరోయిన్స్ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ వలకబోస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు . పైగా పబ్లిక్ ఈవెంట్లలో, సినిమా ఫంక్షన్లలో సందడి చేసిన ఈ ముద్దుగుమ్మలు. అందుకు సంబంధించిన ఫోటోలను తాజాగా తమ ఇంస్టాగ్రామ్ ఖాతాల ద్వారా షేర్ చేస్తూ అభిమానులకు మంచి అందాల ట్రీట్ ఇస్తున్నారని చెప్పాలి.

ఇదిలా ఉండగా తాజాగా ప్రభాస్ బ్యూటీగా పేరు దక్కించుకున్న రిద్ధీ కుమార్.. ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకున్న కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో మరింత వైరల్ గా మారుతున్నాయి. హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన స్లీవ్ లెస్ లెహంగా ధరించిన ఈమె.. ముత్యాలతో అద్భుతంగా రూపొందించిన ఈ డ్రెస్. తన మేనిఛాయతో అందాలు ఒలకబోస్తూ ప్రేక్షకులను మరింత మెస్మరైజ్ చేస్తోంది. ముఖ్యంగా నెక్ ను గ్రీన్ కలర్ స్టోన్ చైన్ తో ఫుల్ ఫిల్ చేసింది. మొత్తానికైతే రిద్ధీ కుమార్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు. తన అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ సమ్మర్ వేళ మరింత హీట్ పుట్టిస్తుంది అని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇకపోతే తాజాగా నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఒక ఈవెంట్ కి హాజరైన ఈమె. అక్కడ వివిధ రంగాలలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి అవార్డులు అందుకున్న మహిళలను కలిసినందుకు తాను ఎంతో గర్వంగా ఫీల్ అవుతున్నాను అంటూ క్యాప్షన్ గా రాసుకొచ్చింది. ఇక

## ప్రపంచకప్ జట్టులోని సంజు శాంసన్ ఫోటోని తొలగించిన టీమిండియా కెప్టెన్..







టీ20 వరల్డ్ కప్ 2026 విశ్వవిజేతగా టీమిండియా నిలిచింది. మార్చి8వ తేదీన అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ పై 96 పరుగుల తేడాతో గెలిచి మూడోసారి పొట్టి కప్ ని ముద్దాడింది. ఈ ప్రపంచకప్ గెలవడంలో సంజూ శాంసన్ కీలక పాత్ర పోషించాడు. సూపర్--8లో వెస్టిండీస్ పై 97 పరుగులు, సెమీఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ పై 89 రన్స్ తో పాటు ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ పై 89 పరుగులు చేశాడు. దీంతో ప్లేయర్ అఫ్ ది టోర్నమెంట్ అవార్డును కూడా సంజు శాంసన్ కైవసం చేసుకున్నాడు. ఇండియన్ టీమ్ టీ20 వరల్డ్ కప్‌ను గెలవడంతో టెస్టు, వన్డే కెప్టెన్ అయిన శుభ్‌మన్ గిల్ సోషల్ మీడియా వేదికగా భారత జట్టుకి శుభాకాంక్షలు చెప్పాడు. టీమిండియా ప్రపంచ కప్ ట్రోఫీని అందుకునే సమయంలో దిగిన ఫోటోను తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్టు చేశాడు. కానీ ఇప్పుడు ఈ ఫోటో పైనే తీవ్ర వివాదం కొనసాగుతుంది. గిల్ పోస్ట్ చేసిన ఫోటోలో సంజూ శాంసన్ కనిపించడం లేదని క్రికెట్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావాలనే ఫోటోలో శాంసన్‌ను గిల్ తీసివేశాడని కామెంట్స్ చేస్తున్నారు. టీమ్ లో గిల్ స్థానంలో సంజు శాంసన్ కి చోటు దక్కడం వలన కోపంతో ఉన్న టీమిండియా వన్డే, టెస్టుల కెప్టెన్ గిల్ ఇలా పగ తీర్చుకున్నాడుని తెలుస్తుంది. ఇక అదే రోజు సూర్యకుమార్ యాదవ్ పోస్ట్ చేసిన ఫోటోలో సంజూ శాంసన్ కనిపించడాన్ని ప్రస్తావిస్తున్నారు. అదే ఫోటోను గిల్ ఎడిట్ చేసి పోస్ట్ చేశాడా? అని క్వశ్చన్ చేస్తున్నారు. వాస్తవానికి శుభ్‌మన్ గిల్.. సంజు శాంసన్ ను ఫోటో నుంచి తొలగించే ఛాన్స్ లు చాలా తక్కువగా ఉన్నాయి. ఎందుకంటే టీ20 వరల్డ్ కప్ 2026 వేడుకల రోజున తీసిన చాలా ఫోటోలు సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి. యశస్వి జైస్వాల్ కూడా టీమిండియాకు అభినందలు తెలుపుతూ చేసిన ఫోటోలోనూ సంజూ కనిపించలేదు..

## అన్ని టీమ్స్ ఈ రూల్స్ పాటించాల్సిందే.. ఐపీఎల్ ప్రారంభానికి ముందు బీసీసీఐ కఠిన ఆంక్షలు..





ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL) 2026లో జరిగే 19వ ఎడిషన్ మరి కొద్ది రోజుల్లోనే ప్రారంభం కానుంది. మార్చి 28వ తేదీన బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB) వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH) మధ్య మ్యాచ్‌తో మెగా టోర్నమెంట్ స్టార్ట్ అవుతుంది. మెగా టోర్నమెంట్ ప్రారంభానికి కేవలం రెండు వారాల సమయం మాత్రమే ఉండటంతో, భారత క్రికెట్ నియంత్రణ మండలి (BCCI) 10 ఫ్రాంచైజీలు అనుసరించాల్సిన కొన్ని కీలక సూచనలను జారీ చేసింది.క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. ఏ జట్టు కూడా ప్రత్యర్థి జట్టు ఉపయోగించిన అదే పిచ్‌పై ప్రాక్టీస్ చేయకూడదు, ఒకేసారి రెండు జట్లకు ప్రాక్టీస్ సెషన్‌లలు నిర్వహించొద్దు.. ప్రతి జట్టుకు కేటాయించిన ప్రాక్టీస్ సెషన్ కోసం కొత్త నెట్‌లు తప్పనిసరిగా అందించాలని బీసీసీఐ ఫ్రాంచైజీలకు సూచించింది. అన్ని ఫ్రాంచైజీ తన తొలి హోమ్ మ్యాచ్‌కు నాలుగు రోజుల ముందు నుంచి స్టేడియంలోని ప్రధాన పిచ్‌పై ప్రాక్టీస్ చేయకూడదని వెల్లడించింది. ఈ కాలంలో ప్రాక్టీస్ చేయడానికి ప్రత్యామ్నాయ మైదానాన్ని సంబంధిత రాష్ట్ర క్రికెట్ బోర్డు ఫ్రాంచైజీకి ఎలాంటి ఖర్చు లేకుండా అందించాలని తెలిపింది.ఐపీఎల్ సీజన్ కోసం పిచ్‌ను సిద్ధం చేయడానికి, సంబంధిత ఫ్రాంచైజీ యొక్క తొలి హోమ్ మ్యాచ్‌కు ముందు నాలుగు రోజులలో ప్రధాన పిచ్ పై ఎటువంటి ప్రాక్టీస్ సెషన్‌లు లేదా ప్రాక్టీస్ మ్యాచ్‌లు జరగకూడదు అని బీసీసీఐ పేర్కొనింది. ఈ కొత్త మార్గదర్శకాలు ఫ్రాంచైజీలకు సమయాన్ని సకాలంలో వినియోగించుకునేలా, పిచ్ పరిస్థితులను రక్షించడానికి రూపొందించబడ్డాయి.

## సన్‌రైజర్స్ లీడ్స్ జట్టులో పాక్ ప్లేయర్.. బీసీసీఐ రియాక్షన్ ఇదే!



ఇంగ్లాండ్ లో జరగనున్న 'ది హండ్రెడ్' లీగ్ వేలంలో భాగంగా పాకిస్తాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్‌ను సన్‌రైజర్స్ లీడ్స్ జట్టు రూ.2.34 కోట్లకు దక్కించుకున్న విషయం తెలిసిందే. దీనిపై భారత్ లో తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఓ భారతీయ ఫ్రాంచైజీ పాక్ ప్లేయర్‌ను కొనుగోలు చేయడంపై క్రికెట్ ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేలంలో సన్‌రైజర్స్ సీఈవో కావ్య మారన్, హెడ్ కోచ్ డానియల్ వెట్టోరి పాల్గొన్నారు. దీంతో ఐపీఎల్ 2026లో కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆడే మ్యాచ్‌లను బాయ్‌కాట్ చేయాలంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. దీంతో ఎట్టకేలకు ఈ వివాదంపై బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా రియాక్ట్ అయ్యారు. ఇది ఐపీఎల్‌కు సంబంధించిన విషయం మాత్రం కాదు.. విదేశీ లీగ్‌లో జరిగిన వ్యవహారం.. అందువల్ల ఈ అంశంపై బీసీసీఐ జోక్యం చేసుకునే ఛాన్స్ లేదన్నారు. అది ఆ ఫ్రాంచైజీదే తుది నిర్ణయం అని స్పష్టం చేశారు. గతేడాది ఆపరేషన్ సింధూర్ సమయంలో అబ్రార్ ఇండియన్ ఆర్మీని విమర్శిస్తూ మైదానంలోనే రెచ్చిపోయాడు. అలాంటి సదరు పాక్ ప్లేయర్‌ను సన్‌రైజర్స్ లీడ్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేయడంపై పెద్ద ఎత్తున విమర్శలు కొనసాగుతున్నాయి. టీమిండియా వర్సెస్ -పాకిస్తాన్ మధ్య రాజకీయ ఉద్రిక్తతలతో 2008 తర్వాత ఇప్పటి వరకు పాక్ కి చెందిన ఏ అంతర్జాతీయ ఆటగాడు కూడా ఐపీఎల్ టోర్నీలో ఆడలేదు. కానీ ప్రపంచంలోని ఇతర టీ20 లీగ్‌లలో మాత్రం ఐపీఎల్ యాజమాన్యంలోని జట్లు పాకిస్థాన్ ప్లేయర్స్ ని తీసుకున్న విషయం తెలిసిందే.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776